@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TS-27-0016491
మీ వార్త
AP EDITION
విజయవాడ
తెలుగు డిజిటల్ దినపత్రిక
మంగళవారం 18 ఫిబ్రవరి 2025
సంపుటి : 2
సంచిక : 268
పేజీలు : 8 వెల : 5/-






SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# ఉచిత సౌర విద్యుత్ ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు..

**బోనకల్,ప్రతినిధి మాగి ముఖేష్ (మీ వార్త):** బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ బోనకల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బోనకల్ విద్యుత్ శాఖ ఏఐ టి మనోహర్



లైన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి,పుట్టా. రవి కిరణ్ అక్కిసెట్టి వెంకటేశ్వర్లు లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అనిమల్స్



పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్, గ్రామ ప్రజలు వట్టికొండ రామకృష్ణ,కొమ్మినేని ఉపేంద్ర, బోయినపల్లి రామయ్య, ఎస్ కే జానీ, ఎర్రగాన్ నాగేశ్వరరావు, మరిది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఇసుకు మాఫియా గుట్టు రట్టు

**హైదరాబాద్ :** నగరంలో ఇసుక అక్రమ రవాణా మాఫియా గుట్టు నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేసారు. అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ ఆదేశాల నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలోని తాడ్బంద్ తో పాటు పలు చోట్ల ఇసుక అమకాల కేంద్రాలపై దాడులు చేసారు. ఇసుక డంపింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు జరిపారు. వారికి ఉన్న అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించారు. రూ 10వేలకు లభించే లారీ ఇసుక నిర్మాణ దారుడుకి రూ 50వేలకు అమ్ముతున్న వైనం బయటపడింది. సరైన వే బిల్లులు, పత్రాలు లేకుండా అమ్ముతున్న మాఫియా ను గుర్తించారు. ఎటువంటి అనుమతులు లేకుండా డంపింగ్ యార్డుల ఏర్పాటు చేస్తే , చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి :** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 6వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం 7 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు.

## ఆరుగురి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు జిల్లా కోర్టు సంచలన తీర్పు

**నిజమాబాద్ :** ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేసిన సీరియల్ కిల్లర్ ప్రశాంత్ కు జిల్లా జడ్జి జస్టిస్ సునీత కుంచాల జీవిత ఖైదు విధించారుర. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరుస హత్యల ఘటనపై తీర్పు వెలువడింది. ప్రధాన నిందితుడు ప్రశాంత్ తో పాటు సహకరించిన తల్లి కి సైతం యావజ్జీవ శిక్ష విధించారు.

## లింగమంతుల జాతరలో ఎమ్మెల్సీ కవిత

**సూర్యాపేట :** తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు. స్వామివారికి బోనం చెల్లించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సమ్మక్క, సారక్క జాతర తరువాత రెండో అతి పెద్ద జాతర లింగమంతుల జాతర. తెలంగాణ రాష్ట్ర సంప్రదాయం, సంస్కృతులకు లింగమంతుల జాతర నిదర్శనం. -కేసీఆర్ హయాంలో జాతరకు 14 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాం. ఈ ప్రభుత్వం సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామని అన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన బోనకల్ మండల యువత

**బోనకల్,ప్రతినిధి మాగి ముఖేష్ (మీ వార్త):** ఎమ్మార్పీఎస్ ఉద్యమ రథసారథి, అలుపెరగని ధీరుడు, అణగారిగిన వర్గాల ఆశా జ్యోతి, పీడిత ప్రజల ఆత్మ భాంధవుడు,ధీరోదాత్తుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత,మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న ని ఈ రోజు ఉదయం 7 గంటలకు కలసి శుభాకాంక్షలు తెలియజేసినారు.అనంతరం అర్మీ మనోజ్ పై చింతకాని పోలీస్ స్టేషన్ లో కులం పేరుతో దూసించి, కొట్టిన ఉమ్మినేని రమేష్ ,లగడపాటి సాయి పై పోలిస్ వైఖరిని వివరించటం జరిగింది.ఈ సంధర్భంగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు తెలిపి అభినదించారు.మంద కృష్ణ మాదిగ నీ కలిసిన బోనకల్ మండల యువత ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా



నాయకులు కోట.హనుమంతు,మాజీ జిల్లా నాయకులు గద్దల. వెంకటేశ్వర్లు,యంగల కనకయ్య, ఆర్మీ జవాన్ మనోజ్ నారపోగు. హరీష్, ముత్తారపు నవీన్, ఆదూరి గోపీ,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో కర్ణాటక టెట్రా పాకెట్స్ ప్రమాదంగా మారిన పిల్లల ప్రాణాలు.





**శెట్టూరు ఫిబ్రవరి 18(మీ వార్త న్యూస్).**దశెట్టూరు మండలంలోని పాఠశాలలో తాగుబోతులు తాగి కర్ణాటక ప్యాకెట్లను స్కూల్ ఆవరణలో వేయడం వలన అక్కడ చెత్త పేరుకుపోయి షపురుగులు తిరిగుచున్నాయి.అక్కడ వేయవద్దు అని వాళ్ళను వారించినా అక్కడే వేయడం చాలా భాదాకారం.అక్కడ తాగుతున్నవాళ్ళకొడుకులు,కూతుర్లు కూడా ఉన్నారు.తాగే ఆనందంలో వాళ్ళ సంగతి మరచి పోయి అక్కడ పడేస్తున్నారు. వాళ్ళ ప్రాణాలకు ప్రమాదమని తెలిసిన క్షణకావేశంలో చేసే పొరపాటు తమ పిల్లలకే అన్న విషయం మరిచారు.రక్షక భటుల నిలయం పక్కనే పాఠశాలలో జరగడం చాలా చింతించదగ్గ విషయమని పిల్లల తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు.పోలీసులు పహారా కస్తున్న తాగుబోత్లను గమనించి వారించక పోవడం పిల్లల ప్రాణాలకు ప్రమాదమని అన్నారు.విషపురుగు పిల్లలు ఆటలాడే సమయంలో పొరపాటున కాటు వేసినచో వాళ్ళ ప్రాణాలకే ప్రమాదమని, ఇప్పటికైనా స్పందించి అక్కడ టెట్రా ప్యాకెట్లు వేయకుండా పిల్లల ప్రాణాల ముప్పు నుంచి కాపాడాలని రక్షక భటుల పాదపద్మములకు నమస్కరించి వేడుకొంటున్నాము దయచేసి ప్యాకెట్లు వేసే వారిని అదుపు చేయవలసినదిగా ప్రజలు కోరుచున్నారు.

# కవితక్క... కేరాఫ్ సిద్ధిపేట..

**మెదక్ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కవిత జైలు నుండి బెయిల్ పై బయటకు వచ్చారు. కొద్దిరోజులు పార్టీ స్థితిగతులు అంచనా వేసిన కవిత, ఆ తర్వాత స్పీడ్ పెంచారు. కవితకు బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ లో స్పెషల్ క్రేజ్ ఉంది. పార్టీ క్యాడర్ కూడా ఆమెకిచ్చే గౌరవంలో ఏమాత్రం తక్కువ చేయరు. ఉన్నది ఉన్నట్లు కుండబద్దలు కొట్టడంలో ఎవరైనా కవిత తర్వాతే అంటారు పార్టీ క్యాడర్. అయితే ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను బట్టి కవిత.. కాస్త బీఆర్ఎస్ అధినాయకత్వానికి భిన్నంగా నడుచుకుంటు న్నారని ప్రచారం సాగుతోంది. పలు విషయాలతో విభేదిస్తూ.. తన పని తాను కవిత చేసుకుపోతున్నారట.ఇటీవల శాసనమండలి లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వాకౌట్ చేసినప్పటికీ కవిత మాత్రం సభలో ఉండిపోయారు. అంతేకాదు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదు. కవిత మాత్రం సర్వేలో పాల్గొని తన వివరాలు అందజేశారు. దీనితో మంత్రులు కూడా కవిత సర్వేలో పాల్గొంది.. మీకేమైంది అంటూ కేటీఆర్, కేసీఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. ఇలా కొన్ని అంశాలలో కవిత తనకంటూ ప్రత్యేకత చాటుకుంటూ.. తనకు ఉన్న ఇమేజ్ ను పెంచుకుంటూ పోతున్నారని టాక్.కాగా ఇటీవల సిద్దిపేట పై కవిత ఫోకస్ పెట్టారని బీఆర్ఎస్ క్యాడర్ భావిస్తోంది. సిద్దిపేట నుండి మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేగా కొన సాగుతున్నారు. హరీష్ స్వయాన వరుసకు కవితకు బావ అవుతారు. కేసీఆర్ కుటుంబానికి సమీప బంధువైన హరీష్ రావుకు, కేటీఆర్, కవితలకు మనస్పర్థలు ఉన్నాయని పలుమార్లు వదంతులు వ్యాపించాయి. ఇలాంటి తరుణంలో కవిత ఇటీవల స్పీడ్ పెంచి ఎక్కువగా సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. పార్టీలో తనకంటూ బ్రాండ్ ఇమేజ్ ఉన్న కవిత కన్ను సిద్దిపేటపై పడిందని, రానున్న ఎన్నికల్లో కవిత పోటీ ఇక్కడి నుండే అంటూ ప్రచారం సాగుతోంది.అలాగే జగిత్యాల నుండి పోటీ చేస్తారని కూడా మరో ప్రచారం సాగుతోంది. కానీ హరీష్ రావుకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే సిద్దిపేటలో కవిత తరచూ పర్యటిస్తున్నారని, రానున్న ఎన్నికలకు ఇప్పటినుండే రూట్ వేస్తున్నట్లు కొందరి అభిప్రాయం.

## రేపు వచ్చేది మా ప్రభుత్వమే తప్పు చేసిన ఎవ్వరినీ వదలం : వైఎస్ జగన్



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** సప్త సముద్రాల అవతల ఉన్నా గుడ్డలూడదీసి చట్టం ముందు నిలబెడతాం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మీ టోపీ మీద కనిపించే మూడు సింహాలకు సెల్యూట్ కొట్టండి. టీడీపీ నాయకులు చెప్పినట్లు చేస్తే ఎల్లకాలం టీడీపీ ప్రభుత్వం ఉండదని ప్రతి అధికారికి చెబుతున్నా. అన్యాయం చేసిన అధికారులను , నాయకులను బట్టలూడదీసి పరిగెత్తిస్తాం ఎవ్వరినీ వదిలిపెట్టం.రిటైర్డ్ అయిపోయినా సప్త సముద్రాల అవతల ఉన్నా మొత్తం పిలిపిస్తాం చట్టం ముందు నిలబెడతాం కచ్చితంగా ప్రజలు, దేవుడు వీళ్లను శిక్షించే కార్యక్రమం చేస్తారు అన్యాయంలో భాగస్వామ్యం కావొద్దని మీ వ్యక్తిత్వాన్ని కాపాడుకోండని ప్రతి అధికారినీ సవినయంగా కోరుతున్నా.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం...



**మీ వార్త అనమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** లక్కిరెడ్డి పల్లెలోని వైఎస్ఆర్ సిపి కార్యాల యంలో నాయకులు, కార్యకర్తల తో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి పార్టీ నాయకులు, కార్యకర్తలమూ సమిష్టి కృషి చేద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం లక్కిరెడ్డిపల్లెలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆయన మమేకమయ్యారు.పార్టీ అభివృద్ధిపైన చర్చించారు.ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామంలో ఉండే శ్రీ గంగమ్మ దేవస్థనమునకు చెందిన జాతర అనగా 01.02.2025 వ తేదీ నుండి 03.03.2025 తేదీ నా సమావేశం నందు శ్రీ గంగమ్మ జాతర సందర్భమున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జయప్రదం చేయుటకు గాను 19 .02.2025.వ తేదీన రాయచోటి గారి సంక్షములో సాయంకాలము మూడు గంటలకు సదరు దేవస్థానం నందు జిల్లా ఉన్నత అధికారులు సమక్షంలో సమావేశమును ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశమునకు పోలీస్ శాఖ .రోడ్లు భవనములు. ఎంపీడీవో . రెవెన్యూ శాఖ అధికారులు. ఎక్సైజ్. ఏపీ ట్రాన్స్కో హెల్త్ డిపార్ట్మెంట్ ఏడబ్ల్యూఎస్ ఆర్టీసీ ఫైర్ డిపార్ట్మెంట్ ఇంకా మండలంలోని అధికారులు అందరూ హాజరు కావాలని కోరుచున్నాము ఈ సమావేశమునకు లక్కిరెడ్డిపల్లి ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు అందరూ హాజరుకావాలని మన శ్రీ గంగమ్మ జాతరను జయప్రదం చేయాలని మనస్పూర్తిగా పేరుపేరునా అందరిని కోరుతున్నాను.ఇట్లు శ్రీ అమ్మవారి సేవలో....శ్రీనివాసులు 1. శ్రీ గంగమ్మ దేవత టెంపుల్. పల్లి.




# తెలుగుదేశం పార్టీలో గొప్ప నాయకులు ఉండటం..

-అందులో నేను ఉండటం నా అదృష్టం..

ఎమ్మెల్యే అమిలినేని

అవసరమైన చోట ఈద్గాలు, స్మశాన వాటికల కోసం స్థలం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం..

కూటమి ప్రభుత్వానికి 90 శాతం ప్రజలు పట్టం కట్టారు

అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసాం

సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేస్తాం





**అనంతపురం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18( మీ వార్త ):-** నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన నాటి నుంచి ఆయన వెన్నంటే ఉండి ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేయడం కోసమే పనిచేసిన గొప్ప నాయకులు ఉన్న తెలుగుదేశం పార్టీలో తాను కూడా ఒకడిగా ఉండటం నా అదృష్టంగా బావిస్తున్నానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు మాజీ శాసనమండలి చైర్మన్, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్ గారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయానికి విచ్చేశారు.. కార్యాలయానికి వచ్చిన వారికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూరాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జగన్ ప్రభుత్వం మండలి చైర్మన్ షరీఫ్ గారిని ఎంతగా ఇబ్బంది పెట్టినా ఏ మాత్రం బెదరకుండా సమర్థవంతంగా నిలబడి ప్రజల కోసం పాటుపడ్డారని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం మసీదుల కోసం 42 కోట్ల రూపాయలను విడుదల చేసిందని వారంలో అందరి ఖాతాల్లో జమ అవుతాయాన్నారు.. ఇక నియోజకవర్గంలో చాలా చోట్ల ఈద్గాలు, ముస్లిం స్మశాన వాటికల కోసం స్థలం అవసరమైన చోట అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలు తీవ్ర భయభ్రాంతులతో జీవనం సాగించారని నేడు కూటమి ప్రభుత్వంలో స్వేచ్ఛా వాతారణంలో జీవిస్తున్నారన్నారు.. కూటమి ప్రభుత్వానికి 90 శాతం ప్రజలు మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతోందని, ఇప్పటికే కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేస్తోందని అందులో ఉచిత గ్యాస్ సిలిండర్, 4000 రూపాయలు పింఛన్, వికలాంగులకు 6000 రూపాయలు అందిస్తోందని, వచ్చే అకాడమిక్ నుంచి తల్లికి వందనం ఇవ్వనున్నారని, మిగిలినవి కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంటును వైసీపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని చేసిందని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 11,400 కోట్ల ఆర్థిక ప్యాకేజీ తీసుకువచ్చి ప్రయివేటీకరణ కాకుండా ఆపారని తెలిపారు.. రాష్ట్రం అభివృద్ధి కోసం అనేక 40కి పైగా పరిశ్రమలు త్వరలో ప్రారంభం కానున్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాని, 16000 కు పైగా ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. రాయలసీమకు తాగు, సాగు నీరు తీసుకువచ్చి ఈ ప్రాంతాల అభివృద్ధి చేయడం కోసం కూటమి ప్రభుత్వం ప్రేత్యక ద్రుష్టి పెట్టిందన్నారు.. ముస్లింల కోసం అన్ని ప్రత్యేక సబ్సిడీ ఋణాలు అందిస్తోందని, అమరావతిలో హజ్ భవనం ఏర్పాటుతో పాటు హజ్ యాత్రకు వెళ్లే వారికి ఒక లక్ష రూపాయలు అందిస్తోందని, ఇంకా మసీదులు, స్మశాన వాటికలు, ఈద్గాలు అవసరమైన చోట ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అనంతరం షరీఫ్ గారిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మూమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు.

## జ్ఞాన జ్యోతి .120. శిక్షణ కార్యక్రమం



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నీలకంత రావు పేటలోని.హై స్కూల్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి గారు. పల్లె పద్మావతి గారుమాట్లాడుతూపూర్వ ప్రాథమిక విద్యను పిల్లల పునాదిఅభ్యాసనం మెరుగు పరుచుట విద్యార్థు లను బలోపేతం చేయడానికి విద్యార్థుల యొక్క సమగ్ర అభివృద్ధి మే దుఅభివృద్ధి చేయుటకు పూర్వ ప్రాథమిక నూతన పద్ధతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగన్వాడి కార్యకర్తలతో దశలవారీగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్గా గారు మరియు లక్కిడి పల్లె సిడిపిఓ గారు మరియు ఎంఈఓ రామకృష్ణ గారు మరియు డిఆర్పి లు వెంకటసుబ్బ గారు కుమార్ స్వామి గారు పార్థసారధి గారు సుజాత రెడ్డి గారు హుస్సేన్ అమ్మ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## మౌర్య రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుముల మదనమోహన్



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు శ్రీ మండ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు తెలుగుదేశం నాయకుడు మౌర్యా రెడ్డి సోమవారం నాడు సుండుపల్లె మండలంతిమ్మసముద్రం గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పాదయా త్ర చేపట్టారు. రెండువ రోజు పాదయాత్రలో భాగంగా పీలేరులో తెలుగుదేశం నాయకుడు మౌర్య రెడ్డికి లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుమల మదనమోహన్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తలతో కలిపి గజమాలవేసి దుశ్యాలవ తో సత్కరించి పాదయాత్ర కు సంఘీభావం తెలిపారు. మౌర్య రెడ్డి మాట్లాడుతూ తన మేనమామ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఎమ్మెల్యే గెలిస్తే తిరుమల పాదయాత్రగా వస్తానని మొక్కుకొన్నానని కావున సొంతం మండలం నుండి పాదయాత్రగా తిరుమల కు బయల్దేరి దేవదేవుడు అయినటువంటి కలియుగం శ్రీ వెంకటేశ్వర స్వామికి సన్నిధికి మహా పాద యాత్రగా మండిపల్లె అభిమానులతో కలిసి వెళ్లడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మౌర్య రెడ్డి గారు మాట్లాడుతూ పాదయాత్ర అనంతరం ప్రజల్లో కి వెళ్లి గత ప్రభుత్వ తప్పిదాలు, వ్యతిరేకతను ప్రజలకు తెలుపుతూ ప్రజా సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు మరియు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనలు మేరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవఅందిస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో లక్కీరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్, రవిశంకర్ రాయల్, ఆర్కే హేమంత్, కిట్టు, ఉమా శంకర్ రెడ్డి, జనార్ధన్, శంకర, వంట మాస్టర్ వేణు, తెలుగుదేశం పార్టీ నాయకులు,మండిపల్లి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ రెడ్ బుక్‌పై కొడాలి నాని ఆసక్తికర వ్యాఖ్యలు, 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి




**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అందులో భాగంగా తమ పార్టీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తుంటారు. అయితే విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చెప్పే రెడ్ బుక్ గురించి మాజీ మంత్రి కొడాలి నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను రెడ్ బుక్ చూడలేదు అని, అందులో తన పేరు ఉందో లేదో తెలియదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తమ ప్రభుత్వం కాబట్టి యాక్టివ్ గా మాట్లాడాం, ఇప్పుడు మా ఉద్యోగాలు పోయాయి (ఎమ్మెల్యేలుగా ఓడిపోయాం) ఇంకేం మాట్లాడతాం?. ఈ అరెస్టులు ఇవన్నీ చాలా చిన్న విషయాలన్న కొడాలి నాని, తమ మీద 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి అంటూ కూటమి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వైసీపీ ఐదేళ్ల పాలలో తప్పు చేసిన వారి పేర్లను తన రెడ్ బుక్ లో నోట్ చేసుకుంటున్నానని గతంలో నారా లోకేష్ పలుమార్లు అన్నారు. అయితే అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ నేతలు లోకేష్ మాటల్ని అంతగా పట్టించుకోలేదు.కూటమి అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారిపోయాయి. వైసీపీ హయాంలో జరిగిన దారుణాలు, అక్రమ కేసులపై ఫోకస్ చేస్తున్నాం.. వారి అవినీతిని బయటకు తీస్తామని నారా లోకేష్ సహా టీడీపీ అన్నారు.ఈ క్రమంలో ఇటీవల గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టయ్యారు. నెక్స్ట్ అరెస్ట్ అయ్యేది కొడాలి నానినే అని, రెడ్ బుక్ లో ఆయన పేరు ఉందని టీడీపీ నేతలు వైరల్ చేశారు. త్వరలోనే నారా లోకేష్ రెడ్ బుక్ లో కొడాలి నాని పేరు తీస్తారని, మాజీ మంత్రి అరెస్ట్ తప్పదని కూటమి నేతలు చేసిన కామెంట్లపై తాజాగా ఆయన స్పందించారు.

## జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం సాగు వైపు అడుగులు వేయాలి

ఆరోగ్యకరమైన పంటలు కొరకు ప్రకృతి వ్యవసాయం

సాగును ప్రోత్సహిద్దాం. ాజిల్లా కలెక్టర్, పి.ప్రశాంతి



**కాకినాడ, పిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్య వసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాం తి అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామంలో నీరుకొండ సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వ్యవసాయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ నీరుకొండ సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయం 12 ఎకరాలలోని పంటలను పండించడడం అభినందనీయమన్నారు. వీరు పొలంలో చెరకు, బొప్పాయి, మొక్కజొన్న, నువ్వులు, అరటి, కోకో, కొబ్బరి, కంద, డ్రాగన్ ఫ్రూట్, జామ మొదలగు రకాల పంటలు వెయ్యడం జరిగిందన్నారు. వరి పొలంలో డ్రోన్ ద్వారా కషాయాలు పిచి కారీ చేసే విధానాన్ని స్వయంగా వీక్షించారు. జిల్లాలో 42 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్నారని తెలిపారు. 12 డ్రోన్ల టెక్నాలజీ తో 3800 మంది రైతులు 4200 ఎకరాల్లో కషాయాలు వాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. కషాయాలు వాడుతూ పురుగుల మందులు వాడకం తగ్గించడం శుభ పరిణామం తెలిపారు. 7300 మంది రైతులు పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నా రని తెలిపారు. రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చు తగ్గించుకోవాల న్నారు. క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పంటలను సందర్శన చాలా సంతృప్తికరంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్.మాధవరావు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఏపిసిఎన్ ఎఫ్,డీపీఎం, బి.తాతారావు, అదనపు డిపిఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడి, పి చంద్రశేఖర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చింత చెట్టును ఫారెస్ట్ వారి అనుమతి లేకుండా నరికేసిన యజమాని




**ముమ్మిడివరం ఫిబ్రవరి 18 మీవార్త రిపోర్టర్** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,ముమ్మిడివరం మండలం, పెద్ద కొత్తలంక గ్రామపంచాయతీ పరిధిలో చింత చెట్టును ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా నరికివేశారు, చింత చెట్టును తీయాలంటే ఫారెస్ట్ అధికారులు,రెవెన్యూ అధికారుల అనుమతులు ఉండాలి, ఎటువంటి అనుమతులు లేకుండా నా పొలం,నా చెట్టు, నా ఇష్టం నేను తీసుకుంటాను అని భూమి యజమాని చెప్పుకొచ్చాడు.గ్రామ రెవెన్యూ అధికారిని వివరణ కోరగా, చింత చెట్టును తీసివేయడం వలన పొలం బాగుపడుతుంది అని సమాధానం ఇచ్చారు, అధికారులే ఇలాగే ప్రవర్తిస్తే ప్రభుత్వ ఆదాయానికి నష్టం రాదా అని గ్రామస్తులు వాపోతున్నారు,ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమంగా తొలగించిన చింత చెట్టు యజమానిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** రామాపురం మండలం నల్లగుట్టపల్లె కొత్తపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త సూరం ధృవకుమార్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలు విరగడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. మంగళవారం కొత్తపల్లె లో ధృవకుమార్ రెడ్డిని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కలసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.అలాగే కొత్తపల్లె కు లోమోకాలి మార్పిడి చేయించుకున్న అవటాల రమాదేవి ని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి ,మాజీ ఎంపిటీసీ శివ శంకర్, మునిరెడ్డి, రాఘవ రెడ్డి,జనార్దన్ రెడ్డి,సూర్య చంద్రా రెడ్డి,నరసింహా రెడ్డి,నరేంద్రా రెడ్డి,రెడ్డయ్య, కృష్ణయ్య,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా పెడన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు.



**పెడన మీ వార్త విలేఖరి** ప్రియ మిత్రులు,సోదర సమానులు, కపటమెరు గని తపస్వి, నిగర్వి, మానవతావాది, నిష్కలంక మూర్తి, పత్రికా రంగంలో దశాబ్దాలు గా విశిష్ట కృషి చేస్తున్న యశస్వి, వీర్ల శ్రీరామ్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. యూనియన్ పరంగా పాత్రికేయుల సంక్షేమానికి నిరంత రం పాటుపడుతున్న వార్తా ప్రభ ఎడిటర్ శ్రీరామ్ యాదవ్ జీ మున్ముందు పాత్రికే యులకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేలా కృషి చేయాలని, చేస్తార ని ఆశిస్తూ భగవంతుడు భోగంతో కూడిన భాగ్యం, ఆరోగ్యం, ఆనందం, సంక్షే మం, చిరాయువులను అందించాలని, నూతన ఉషస్సుతో, అఖండ యశస్సు పొం దాలని, కోరుకుంటూ శతమానం భవతి..పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు,

## శివమాల దీక్షాపరుల శ్రీ శైలం పాదయాత్ర



**మీ భర్త ప్రతినిధి శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం:-** ధర్మవరం నుండి శ్రీశైలం పాదయాత్ర చేస్తున్న ధర్మవరం శివమాల దీక్షా పరులు. పలువురు భక్తులు మంగళవారం గౌట్లూరు మీదుగా ధర్మవరం నుండి శ్రీ శైలం వెళ్లడం జరిగింది. వీరంతా తమ తమ శివ మాల దీక్షలు పూర్తి చేసుకుని మహా శివరాత్రి పర్వదినం నాడు శ్రీ శైలం లో స్వామి వారి దర్శనం చేసుకోవాలని పాదయాత్ర బయలు దేరారు.

## మార్చి 17 నుండి మార్చి 31 లేదా ఏప్రియల్ 1 వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ఇంటర్, ఓపెన్ ఇంటర్ పరీక్షలు మార్చి ఒకటి నుంచి 15 వరకు

జిల్లాలో 50 కేంద్రాల్లో హాజ రు కానున్న 7306 మంది విద్యా ర్థులు


ఎక్కడా కాపీయింగ్ జరగ కుండా చర్యలు తీసుకోవాలి

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నాం.

డి. ఆర్. ఓ, టి. సీతారామ మూర్తి.

**రాజమహేంద్రవరం, పిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** పదవ తరగతి ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుండి 31 లేదా ఏప్రిల్ 1 వ తేదీ వరకు, ఇంటర్మీడియట్ పరీక్ష లు నిర్వహిస్తున్నామని డి.ఆర్. ఓ, టి. సీతారామ మూర్తి అన్నారు. మంగళవారం డిఆర్వో కార్యాలయంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 50 కేంద్రాల్లో 7306 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఇంటర్మీడి యట్ పరీక్షలకు 21 కేంద్రాల్లో 4802 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని అన్నారు. పదో తరగతి పరీక్షలకు 29 కేంద్రాల్లో 2504 మంది విద్యార్థు లు హాజరవుతున్నారని తెలిపారు. మార్చి 17 నుండి మార్చి 28 వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి 12:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. 5 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయ డం జరుగుతుందని తెలిపారుకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికా రులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికా రులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచా లని వైద్యాధికారులను సూచించారు. ప్రశాంత వాతావరణం లో పరీక్షలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేయాలని ఆదే శించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, ఎన్.బి ఎం.మురళీ కృష్ణ, ఎం. వి. ఐ, జి. రామనా రాయణ్, వైద్యాధికారి పి జా న్సన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హామీతోశ్రీరామ్ రెడ్డి కార్మికుల సమ్మె విరమణ.



**మీ వార్త చౌదన్న కళ్యాణదుర్గం టౌన్.18/2/25** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు చొరవతో. శ్రీరామ రెడ్డి మంచినీటి పథకం కార్మికుల సమ్మె విరమించారు. కార్మికులతో కలిసి పంప్ హౌస్ మోటార్లను స్విచ్ ఆన్ చేసి సమ్మెకు ఎమ్మెల్యే విరిమించారు పలుమార్లు చర్చలు విఫలం కాక. చివరకు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోతే తన సొంత నిధుల నుంచి చెల్లిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో కార్మికుల సమ్మె విరమించార. కళ్యాణదుర్గం పట్టణ ప్రజలందరూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సొమ్మసిల్లినా ఇసుక రేంపు...





**ఎమ్మెల్సీ కోడ్ నిబంధనలు రూరల్, కె పరిమితమ..**

**రాజమహేంద్రవరం సిటీ నిబంధనలు విరుద్ధంగా కోటిలింగాల ఇసుక ర్యాంప్...**

**రాజమహేంద్రవరం రూరల్: మీ వార్త ప్రతినిధి:**

ఒక్కసారిగా సొమ్మసిల్లినా ఇసుక రేంపు ఎమ్మెల్సీ కోడ్ నిబంధనలు రూరల్ కె పరిమితమ రాజమహేంద్రవరం సిటీ నిబంధనలు విరుద్ధంగా కోటిలింగాల ఇసుక ర్యాంప్ పాటించని వైనం కలెక్టర్ ఆదేశాలు ప్రకారం పెడచెవునా పెట్టిన బిక్కిన సత్యనారాయణనాడు జానకి రామ్ నేడు4 బ్రిడ్జి ఆకస్మిక తనిఖీలు పైన ఎస్పీ ఆదేశాల మేరకుతనిఖీ చేపట్టిన 3 వపట్టణ పోలీసు సిబ్బంది చేపట్టారు సిటీలో నిబంధనలు విరుద్ధంగా కొన్ని రాంపులు కొనసాగుతూనే ఉన్నాయి.ఎటువంటి పర్మిషన్ ఉన్నప్పుడు లేనప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ అడ్డు లేదు అడ్డుపడేవారు లేరు ఎదురులేదు ఎదిరించేవారు లేరు కోటిలింగాల ఇసుక ర్యాంపు విచ్చల విడిగారెచ్చిపోతున్న ఇసుక ర్యాంపు అనుచరులు కుంభస్థలం యాజమాన్యం గతంలో ఇదే కుంభస్థల యాజమాన్యం నాలుగోవ గ్రామీణ బ్రిడ్జి ఆనుకొని ఉన్న ఇసుక రవాణా తప్పించి మైనింగ్ సంబంధించిన ఏ రవాణా అయిన చెక్ పోస్ట్ దగ్గర ఆపి చలానా చెల్లించి వెళ్ళవలసిన రోజుల్లోనే అటు తొర్రేడు కి ఇటు వెంకటనగరంలో మధ్యలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తిరుమల సంస్థానానికి సంబంధించిన హాస్టల్ చెక్ పోస్ట్ ద్వారా ఆపిన గ్రామాల లారీకి బడా బాబు వచ్చి ఎవరైనా ఆపు నా సమస్యకు సంబంధించి ఏ రవాణా వచ్చిన ఆపిన చెక్పోస్ట్ పై నాలుగు లారీలు నాది కాదు అనుకోని చెక్ పోస్ట్ ఏం మీద ఎక్కించేసి తొక్కిచ్చేసనాలుగు లారీలు అప్లోడ్ చేసేస్తానని చెక్ పోస్ట్ సిబ్బందిపై బెదిరింపులు పాల్పడ్డారు చెక్ పోస్ట్ కి సంబంధించిన యాజమాన్యానికి సమాచారం అందించిన యాజమాన్యం చెప్పిన మాట ఒకటే అందరితో కట్టిస్తాం ఆ ఒక్కడినే వదిలేయండి వదిలేస్తే ఎలాగండి.వందలో చెక్ పోస్ట్ మీదుగా లారీలు వెళ్తున్నాయి మన సంస్థకు గండి కదండి అని స్టాఫ్ అన్నారు దానికి యాజమాన్యం తీరు బతుకుంటే బస్టాండ్లో బఠాణి అమ్ముకోవచ్చు అధికారంలో ఉన్న పార్టీ ఎందుకురా చిన్నా మనకి గొడవలు అని తిరిగి సమాధానం చెప్పిన యాజమాన్యం చెప్పుకుంటూ పోతేఈ బడా బాబులు ఇరిగేషన్ భూమి కానించి ఎండోమెంట్ వరకు భూముల్ని మింగేసిన తిమ్మింగ్గాలు తస్మా జాగ్రత్తగా ఉండని కమాన్ గుసగుస అనుకుంటున్న సమాచారం

# ఆర్డీవో కార్యాలయ ఆవరణలో జనసేన నాయకుడు నిరసన ధర్నా




**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** పట్టణ జనసేన నాయకుడు తొండ మాల రవి తన సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరించకపోవడంతో ఆర్డీవో కార్యాలయ ఆవరణ ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తొండమాల రవి మాట్లాడుతూ చెన్నె కొత్తపల్లి మండలం యాదిండి రెవెన్యూ పరిధిలో ఉన్న తన భూమికి సంబంధించిన వివరాలు వీఆర్వో చంద్ర ఫ్రీ ఓల్డ్ జాబితాలో నమోదు చేయలేదని వాపోయారు. పలుమార్లు అక్కడి ఎమ్మార్వోకు, సంబంధిత విఆర్ఓ కు తెలిపిన కూడా నిర్లక్ష్య ధోరణి చేశారని బాధను వ్యక్తం చేశారు.తాను ఫ్రీ ఓల్డ్ చేయడానికి లంచం ఇవ్వలేనని వారు స్పష్టం చేశారు.1978 లో చెన్నె కొత్తపల్లి మండలం యాదిండి పొలంలో నా తండ్రి వీరన్న పేరిటన 4.58 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. 2003కి ముందున్న భూములు 2023లో ఫ్రీ ఓల్డ్ అయ్యాయని తెలిపారు. మాభూమి కలెక్టర్ జాబితాలో సీరియల్ నెంబర్ 592లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ వివరాలను ఫ్రీ ఓల్డ్ లో చేయాలంటే వీఆర్వో చంద్రశేఖర్ తనకు లంచం ఇస్తే చేస్తానని తెలపడం జరిగిందన్నారు. లంచం ఇవ్వలేదని స్పష్టం చేసిన మనసులో పెట్టుకొని నన్ను సాధించడం ఎంతవరకు సమంజసమని వారు బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రీ సర్వే చేస్తున్నారని తెలిసి మళ్ళీ విఆర్ఓ ను అడిగితే పట్టించుకున్న పాపాన పోలేదని వారు తెలిపారు. అందుకే తాను ఆర్డిఓ మహేష్ కు తన సమస్యను తెలుపుకునేందుకు రావడం జరిగిందని తెలిపారు. వీఆర్వో చంద్రశేఖర్ బదిలీపై వెళ్లడంతో నా పని కావటం లేదని తెలిపారు. నావద్ద అన్ని రికార్డులు పక్కాగా ఉన్నా కూడా నా భూములను ఎందుకు ఫ్రీ ఓల్డ్ చేయడం లేదో నాకు అర్థం కావడం లేదని బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరారు.అనంతరం ఆర్డిఓ కార్యాలయంలోని ఏవో కతి జూన్ కుప్రా నిరసనను ఆపి, సమస్యను అడిగి తెలుసుకుని, విచారణ వెంటనే చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో తొండమాల రవి తన నిరసనను విరమించారు.

## నన్నయ వర్సిటీ నూతన వీసీ గా ఆచార్య ఎస్. ప్రసన్న శ్రీ



**రాజమహేంద్రవరం, పిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ సత్తుపాటి ప్రసన్నశ్రీ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రసన్నశ్రీ ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న గిరిజన భాషలను కాపాడుకునేందుకు విశేష కృషి చేసి భగత, గదభ, కొలామి, కొండ దొర వంటి 19 గిరిజన భాషలకు లిపి రూపొందించిన తొలి మహిళామూర్తిగా ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ నిలిచారు. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 38 సంవత్సరాల బోధనా అనుభవంలో ఎన్నో భాషా, సాహిత్య సంస్కరణలకు కృషి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 10 సెమినార్లు నిర్వహించి, 60 సెమినార్లుకు హాజరయ్యారు. 125 పరిశోధన వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడ్డాయి. ప్రసన్నశ్రీ చేసిన సేవలకు నిదర్శనంగా బెస్ట్ టీచర్ అవార్డ్స్, బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు, గిరిజన అరక బ్రహ్మ, దళిత సాహిత్య అకాడమి అవార్డు, ఉమెన్ అచీవర్స్ అవార్డు, నారీశక్తి అవార్డు, ఇండియన్ ఇండిగేనోస్ స్క్రిప్టేర్ అవార్డు వంటి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమెకు లభించాయి. విద్యావేత్తగా, సాహిత్యవేత్తగా, పరిశోధకురాలిగా, సెమినార్స్, వర్క్ షాప్స్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ నిత్య భాషా, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ గా నియమించడం హర్షనీయయం

## పునరావాస కాలనీలు సందర్శించిన కలెక్టర్ దినేష్ కుమార్.....

**పెండింగ్ పనులు త్వరగతినా పూర్తి చేయాలని అధికారులకు సూచన...**

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ...**


**కలెక్టర్ హామీ...**



**దేవీపట్నం, ఫిబ్రవరి 18(మీ వార్త ప్రతినిధి):** పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పెండింగ్ పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు ముంపున గురైన పేనికిలపాడు గ్రామానికి సంబంధించిన బాధితులకు పెద్ద బీంపల్లి 2లో, కొండమొదలు,మెట్టగూడెం, తాళ్లూరు, తెలిపేరు, తాడివాడ గ్రామాలకు సంబంధించిన బాధితులకు పెద్ద బీంపల్లి3లొ మొత్తం రెండు కాలనీలలో 276 కుటుంబాలకు పునరావాసకాలనీలలో పెండింగ్ లో ఉన్న స్కూల్ భవన పనులు అంగన్వాడి కేంద్రం పనులు, గ్రామ సచివాలయ భవన పనులు స్మశాన వాటిక పెండింగ్లో ఏమైనా ఉన్న వాటిని వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కొంతమంది ముంపు బాధితులు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రానివారికి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించి అర్హతను బట్టి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట తహాశీల్దార్ కరక సత్యనారాయణ, ఎంపీడీవో రత్నకుమారి, డిప్యూటీ తాసిల్దార్ త్రిమూర్తులు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుంతలో ముసలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం...

**అమ్మవారిని దర్శించుకున్న వంటిపల్లి పాపారావు...**



**ఆలమూరు (మీ వార్త)** డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో కొలువు తీరిన శ్రీశ్రీశ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దర్శించుకున్నారు. ముందుగా శెట్టిబలిజ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు యువకులు పాపారావుకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ శ్రేయస్సు కోరుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శెట్టిబలిజ సంఘ సభ్యులను అయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం పెద్దలు,యువకులు వివిధ పార

## మీకు జీతాలు రాకుంటే నా స్వంత నిధుల నుంచి మీకు అందిస్తా.. ఎమ్మెల్యే అమిలినేని




**అనంతపురం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(మీ వార్త ):-** శ్రీరామిరెడ్డి వాటర్ పంప్ హౌస్ వద్దకు వెళ్లి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మీకు వేతనాలు రాకుంటే నా స్వంత నిధుల నుంచి అయినా ఇస్తానని ఎమ్మెల్యే కార్మికులకు హామీ ఇచ్చారు.. ఇప్పటికే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ లతో మాట్లాడానని వారి నుంచి మీకు సకాలంలో వేతనాలు అందుకుంటే నేను నా స్వంతంగా మీకు వేతనాలు అందించి మీకు ఇబ్బంది లేకుండా చూస్తానని, అలాగే మీ డిమాండ్లను కూడా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని వారికి భరోసా ఇచ్చారు.. అనంతరం కార్మికులతో కలసి మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేయడం జరిగింది.

## బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా బి.సి.

## బాలుర వసతి గృహాన్ని జిల్లా జడ్జి అరుణ సారిక



**మచిలీపట్నం మీ వార్త విలేఖరి** సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.ఆర్. కృష్ణయ్య,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీలి ముసలయ్య తో కలసి వసతిగృహంలో భోజనశాల, వంటగది, పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు.నంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తులు వివిధ చట్టాల గురించి విద్యార్డులకు వివరించారు. విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి ఎం డి షాహితుల్లా పాల్గొన్నారు.

## ఎటపాకలో విస్తృత ప్రచారం.

**పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి రాజశేఖర్..**


**-పట్టభద్రులంతా రాజశేఖర్ కు మద్దతుగా నిలవాలి..**



**మీవార్త ఎటపాక ఫిబ్రవరి 18 అల్లూరి జిల్లా:**పట్టభద్రులంతా తమ ప్రాధాన్యత ఓటుతో పేరబత్తుల. రాజశేఖర్ మద్దతుగా నిలిచి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. సీనియర్ నాయకులు పార్టీ చలపతిరావు రంపచోడవరం ఎమ్మెల్సీ ఎన్నికల ఏసి బాచినేని శ్రీకాంత్ తెలుగు యువత నాయకులు పార్టీ సంపత్ ,వార్డు మెంబర్ అలవాల.వెంకటరావు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న, దాడి రామకృష్ణ పాలడుగు నవీన్ దుద్దుకూరు రాము సద్దెనపు సత్యనారాయణ దాడి శ్రీనివాసరావు,టిడిపి శ్రేణులతో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుద్యోగ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి రాజశేఖర్ అని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడుతారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు.

## జై భవాని- వీర శివాజి

**చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం.**



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం :-** 19.02.2025 బుధవారం హిందూ హృదయ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 398 జయంతి సందర్బంగా పట్టణములోని నేసేపేట లో వెలసిన శ్రీ అంభా భవాని దేవాలయం నందు ఉదయం 10:30 గంటలకు, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించి, శివాజి జీవిత చరిత్రను, శివాజీ చేసినటువంటి సాహసాల గురించి చేర్చించే సమావేశం జరుగును. ఈ కార్యక్రమం నకు ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కగ్గోలు హరీష్ బాబు , బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీ జింక చంద్రశేఖర్ పాల్గొంటారు.అని, ఛత్రపతి శివాజీ ధర్మవరం శాఖ కమిటీ సభ్యులు శ్రీ సరోదే కృష్ణమూర్తి, హరి జాదవ్, డిజైనర్ జుజారు నాగరాజు, కాంబ్లె లక్ష్మణరావు తెలిపారు. దీనితోపాటు ధర్మవరం పట్టణములోని గాంధీనగర్ చౌడమ్మ దేవాలయం వద్ద నుంచి సాయంత్రం 5.30 గంటలకు ర్యాలీ గా బయలుదేరి గాంధీనగర్, పాండురంగ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్, వరకు ర్యాలీ నిర్వహించబడును. అనంతరం పోలీస్ స్టేషన్ ముందు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

# కృషి విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలించిన అల్లూరి జిల్లా కలెక్టర్





**దేవీపట్నం, ఫిబ్రవరి 18(మీ వార్త ప్రతినిధి):** ఏజెన్సీలోని గిరిజన రైతుల నుండి సేకరించిన తాడి, జీలుగు జీరా మంచి ఆరోగ్యకరమైనదని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.
మంగళవారం రంపచోడవరం మండలం కృషి విజ్ఞాన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ పరిశీలించారు. ముందుగా కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు కావలసిన ఏఏ మొక్కలు ఏర్పాటు చేయుచున్నది ముందుగా ఆరా తీశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఈ ప్రాంతానికి అనువైన మొక్కలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మత్స్య రైతులకు చేప పిల్లలు ఒక సంవత్సరంలో ఎన్ని వెయ్యిలు అభివృద్ధి చేసి రైతులకు అందజేయుచున్నది ఆయన పరిశీలించారు. ఏజెన్సీలో జిలుగు, తాడి జీరా కెవికి లో ప్రాసెస్ చేసి జీరాను కావలసినవారు విక్రయిస్తున్నారని కె.వి.కె శాస్త్రవేత్తలు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురాగా తాడి, జీలుగు జీరా రోజుకు ఎన్ని లీటర్లు రైతుల దగ్గర సేకరించుచున్నది ఒక లీటర్ కు రైతులకు ఎంత చెల్లించుచున్నది కలెక్టర్ ఆరా తీశారు, కెవికెలో జీరా ప్రాసెస్ చేయుటకు రా మెటీరియల్ ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలు జిల్లా కలెక్టర్ వారికి తెలియజేయడం జరిగింది సుమారు రోజుకు 1000 లీటర్లు రా మెటీరియల్ ఉన్న ఎడల తాటి బెల్లం, జీర తయారు చేయుటకు కావలసిన పరికరాలు అందుబాటులో ఉన్నవని శాస్త్రవేత్తలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఏజెన్సీలో తాడి చెట్లు ఎన్ని ఉన్నవి, జీలుగు చెట్లు ఎన్ని ఉన్నవి సర్వే చేయించి రామెటీరియల్ ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా తాడి చెట్లు, జీలుగు చెట్లు నరికి వేయకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో జిలుగు చెట్లు నర్సరీని పరిశీలించారు ఈ జీలు మొక్కలు కావలసిన రైతులకు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం ఆయన అన్నారు. అనంతరం తాటి బెల్లం తయారీ కేంద్రాన్ని , రైతులకు పంపిణీ చేసే కోడి పిల్లల కేంద్రాన్ని, రైతులకు పంపిణీ చేసే మేకల పెంపకం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్,పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్, వీరాంజనేయులు, క్రాంతి కుమార్, ప్రవీణ్ బాబు, పిసి వెంగయ్య, పి హెచ్ ఓ కే చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.




**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం :-**తారక్ చేయుతో ట్రస్ట్ ద్వారా తారకరత్న రెండో వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా తారక్ చేయూత ట్రస్టు ద్వారా కొంతమందికి ట్రస్ట్ నుంచి సరుకులు పంపిణీ చేయడం జరిగినది.
తారక్ చేయూత ట్రస్టు

## ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ



**రాజోలు ఫిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** ఎమ్మెల్సీ గ్రాడ్యు యేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జీవి సుందర్ కు మద్దతుగా అతని తండ్రి మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మలికిపురంలో గ్రాడ్యుయేట్ ఓట ర్లను కలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి గుణపాఠం నేర్పాలని కోరారు. దీనికి ఎమ్మెల్సీ ఎన్నికలు సరైనవి అని చెప్పారు

## మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గృహ నిర్బందం


- ఛలో తుని కార్యక్రమం భగ్నం చేసేందుకే కూటమి ప్రభుత్వం కుట్ర



**రాజమహేంద్రవరం: మీ వార్త ప్రతినిధి:** తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో టీడీపీ దౌర్జన్యం పరాకాష్టకు చేరిందని, ఇప్పటికే మూడుసార్లు ఎన్నిక జరగకుండా టీడీపీ గుండాలు అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దాడిశెట్టి రాజా నేడు ఛలో తునికి పిలుపు నేపథ్యంలో చలో తుని'కి పోలీసుల అనుమతి లేదని వైఎస్సార్సీపీ నాయకులను హౌస్ అరెస్ట్ లు చేస్తున్నారన్నారు. వైఎస్సార్సీపీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధిపు చర్యలు దిగుతోందని, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాతో పాటుగా మున్సిపల్ ఛైర్మన్ సుధా రాణి, కౌన్సిలర్ల పై అక్రమ కేసు నమోదు చేశారన్నారు. ఛలో తుని కార్యక్రమంలో భాగంగా తుని వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపునివ్వగా మంగళవారం తెల్లవారుజాము నుండి జక్కంపూడి రాజా ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించి జక్కంపూడి రాజాను గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజాను మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, వైకాపా నాయకులు గూడూరి శ్రీనివాస్, తదితరులు జక్కంపూడి స్వగృహంలోనే కలిశారు

## అవతార్ మెహర్ బాబా 131వ అవతరణ మహోత్సవ వేడుకలు

అవతార్ మెహర్ బాబా సేవకులు.



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** పట్టణములోని పోతుకుంట రోడ్డు, పెనుజూరు కాలనీలో(గిర్రాజు కాలనీ) అన్నపూర్ణేశ్వరి ఆలయం ఎదురుగా గల అవతార్ మెహర్ బాబా సెంటర్లో అవతార్ మెహర్ బాబా 131 వ అవతరణ (జన్మదిన) మహోత్సవ వేడుకలను ఈనెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి పెనుజూరు రమేష్ సుజాత, నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి వారిని ప్రేమించడమే భగవంతుని ప్రేమించడానికి అత్యంత ఆచరణ సాధ్యమైన విధానమని, మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అమలు పరచాలని తెలిపారు. ఇతరుల లోపాలను చూడడానికి బదులు, మనకు మనం ఆత్మవలోకనం చేసుకోగలిగినట్లయితే మనము భగవంతుని ప్రేమించినట్లు అవుతుందని తెలిపారు. అవతారుడి అవతరణను సృష్టికి తెలియజేయడమే సేవకుల లక్ష్యము అని తెలిపారు. మెహర్ బాబా జన్మదిన వేడుకల సందర్భంగా ప్రేమిక సహవాసును ఈ నెల 25వ తేదీ మంగళవారం తెల్లవారుజామున 4బీ45 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 వరకు వివిధ సేవా కార్యక్రమాలు, ప్రేమిక ఉపన్యాసాలు, పాటలు ఉంటాయని తెలిపారు. సప్తవర్ణ పతాకమును ఆవిష్కరించుట, వాటి ప్రాముఖ్యతను తెలియజేయుట, మ్యూజికల్ చైర్స్, హాస్టల్ విద్యార్థులకు బుక్స్ పెన్నులు, బాబా ఫోటో, స్వీటు పంపిణీ చేయుట, స్లిప్స్ కార్యక్రమం, మెహర్ బాబా అవతారుడి అవతరణ విశిష్టత, ముఖ్యములచే సత్య ప్రేమ సందేశములు వినిపించుట, మెహర్ బాబా సంకీర్తన, ప్రవచనాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇదే రోజు రక్తదాన శిబిరము కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఆదివారము మెహర్ బాబా సెంటర్ యందు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వృద్ధులకు, వికలాంగులకు, ఉచిత వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయబడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున మెహర్ బాబా జయంతి వేడుకశ్రీశ్రీ అధిక సంఖ్యలో మెహర్ బాబా ప్రేమికులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




**పెద్దాపురం, పిబ్రవరి 18 (మీ వార్త విలేఖరి)** నియోజకవర్గం పరిధిలోని సామర్లకోట పట్టణం నందు టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ ఆధ్వర్యంలో కూటమి నాయకులు సత్యనారాయణపురం 13వ వార్డు మేరీ ఇమాక్యులేట్ హై స్కూల్ తో పాటు ఇంటి ఇంటికి వెళ్లి కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ కర్రి సాయి కృష్ణ టిడిపి పట్టణ ప్రెసిడెంట్ అడబాల కుమారస్వామి గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ కంటే జగదీష్ బాబు యాళ్ల గడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని ) బొందల రామలక్ష్మి కురుకురు సోమేశ్వరరావు (మాస్టర్ ) గోలి సత్తి రాజు 23వ వార్డు(సత్యనారాయణపురం) ఇంచార్జ్ పడాల వీరబాబు కాళ్ళ గోవింద్ వర్రే సతీష్ జి శివకుమార్ ఐ.బాలకృష్ణ జనసేన టౌన్ ప్రెసిడెంట్ సరోజ వాసు టిడిపి జనసేన బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమం ఎక్స్ లో మంత్రి సత్య కుమార్

పోలీసుల టోపీలపై సింహం గుర్తులు ఉంటాయని వైఎస్ జగన్ తెలుసుకున్నందుకు అభినందిస్తున్నాను

ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సొంత సైన్యంలా వాడుకున్నారు

మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-



రాజకీయ ప్రత్యర్థుల్ని వేధించడానికి నిసిగ్గుగా వీరిని ఉపయోగించారు. ఇప్పుడు పోలీసుల టోపీలపై సింహం బొమ్మలుంటాయని, వాటిని గౌరవించాలని జగన్ రెడ్డి పోలీసులకు చెప్పడం విడ్డూరం తన గతాన్ని మర్చిపోయి సూక్తులు వల్లిస్తున్న జగన్ రెడ్డి మానసిక స్థితి ఆందోళన కలిగిస్తోంది. దాడుల్ని సమర్థించే విధంగా మాట్లాడడం జగన్ నేర ప్రవృత్తికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోకపోతే నేరస్థులకు అపద్బాంధవుడిగా వైస్ జగన్ చరిత్రలో మిగిలిపోతావ్ అంటు హెచ్చరిక

## మార్చి 8 వరకు 144సెక్షన్ అమలు

-వదంతులు నమ్మొద్దు
-అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ




**రాజమహేంద్రవరం: మీ వార్త ప్రతినిధి:** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుకేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వుల మేరకు కోడ్ అమలులో ఉన్నందున ఈనెల 8వరకు 144సెక్షన్ అమల్లో ఉంటుందని అడిషనల్ ఎస్పీ మురళీ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలకు మరియు వచ్చే నెల 3న కౌంటింగ్ ప్రక్రియకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో పోలీసులు కొందరు రాజకీయ నాయకులను గృహనిర్బంధం చేసినట్లుగా సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని, అలా ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాకినాడ జిల్లా తునిలో జరుగుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలక్షన్ సందర్భంగా శాంతిభద్రతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా నుండి ఎవరు కూడా అక్కడికి వెళ్లడానికి ఎటువంటి అనుమతులు లేవని జిల్లాలో శాంతిభద్రతను కాపాడేందుకు ప్రజలందరూ జిల్లా పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిఎస్పి కె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల పట్ల అమెరికా దుశ్చర్య నుఖండించండి.. డివైఎఫ్ఐ ..



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** భారతీయులను కాళ్లు చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లాగా పంపించడం సిగ్గుచేటు.. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.అమెరికా నుంచి వందలాదిమంది భారతీయులని బహిష్కరించి వారిని యుద్ధ విమానాల్లో తీసుకురావడాని ఖండిస్తూ డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ నందు ఉన్న భగత్ సింగ్ విగ్రహం సర్కిల్ నందు నిరసన తెలియజేయడం జరిగిందనిడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... అమెరికాలో వలసదారులుగా ఉన్న భారతీయులను కాళ్లు చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లాగా పంపించడం తగదన్నారు యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయని తెలిపారు ప్రధాని మోదీ అనుసరించిన ఆర్థిక విధానాలు నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్లే గత్యంతరం లేక భారతదేశ యువత వలస వెళ్తున్నారన్నారు వికసిత్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం సరిపోతున్నారు. ముఖ్యంగా మేకింగ్ ఇండియా పేరుతో దేశంలో ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ మాటలు గడిచిన ఇన్ని సంవత్సరాలు అయినా గాని ఆ మాట ఎక్కడ అమలు కాలేదన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం నిరుద్యోగంలో రోజురోజుకీ పై స్థాయికి వెళుతుందే తప్ప నిరుద్యోగం రూపుమాపే పరిస్థితి మోడీ హయాంలో ఎక్కడా జరగలేదన్నారు. కేవలం అంబానీ ఆదానిలకు ఊడిగం చేసే విధానాలు తెస్తూ కార్పొరేట్ శక్తులను మరింత ధనవంతులు చేసే విధానాలు తీసుకొని వస్తూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ దేశాన్ని గుజరాతీలకు తాకట్టు పెడుతున్నారు అన్నారు. అమెరికాలో భారతీయుల పట్ల అమెరికా వైఖరి దుశ్చర్యను కనీసం ఖండించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు , డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, డివైఎఫ్ఐ మహిళా జిల్లా కన్వీనర్ సి గురుదేవి, బద్వేల్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముడమాల ఓబుల్ రెడ్డి ,ఉప్పులూరు బాల గురవయ్య, పట్టణ నాయకులు నరసింహ, ప్రసాద్ రెడ్డి, సుధాకర్ , పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి



రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామానికి చెందిన జనార్దన్ కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. వైఎస్ఆర్ సిపి యువనాయకుడి వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామం దిగువ రాజు వారిపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి యువనాయకుడు మాధవ్ నాయుడు వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి,సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి ఆవుల వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి,గొర్ల అనిరుధ్ రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ లు పాల వెంకట రమణ నాయుడు,వెంకట రమణ నాయక్,వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, లాయర్ శ్రీనివాసులు రెడ్డి,రామ నారాయణ నాయుడు యోగాంజులు రెడ్డి,కిషోర్ రెడ్డి,జయ నారాయణరెడ్డి, మహేశ్వర, శంకరయ్య నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితున్ని పరామర్శించిన మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్...



**బోనకల్,ప్రతినిధి మాగి ముఖేష్ (మీ వార్త):** ఇటీవలి కాలంలో బోనకల్ మండల కేంద్రాలు బైకును కారు ఢీ కొట్టిన సందర్భంలో బైక్ పై వెళ్తున్న గుగులోతు వసంత్రావుకు తీవ్ర గాయాలు అయ్యి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.గుగులోతు వసంతరావు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావు కు సోదరుడు కావడంతో మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్గిరి లోక్సభ సభ్యుడు ఈటల రాజేందర్ ఆసుపత్రికి వెళ్లి గుగులోతు నాగేశ్వరరావు అన్నయ్య వసంత రావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ,కొంతమంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వస్తున్న వారికి నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సృజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ తో మాట్లాడి గుగులోతు వసంతరావుకు సంబంధించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో పలు ఇబ్బందులతో బాధపడుతున్న మరి కొంతమంది రోగులను ఈటెల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి శుభాస్ రెడ్డి ,శనంపూడి సేది రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి చడా శ్రీనివాసరెడ్డి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,ఛావా కిరణ్ చంద్రశేఖర్ మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మౌర్య రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుముల మదనమోహన్





**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు శ్రీ మండ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు తెలుగుదేశం నాయకుడు మౌర్యా రెడ్డి సోమవారం నాడు సుండుపల్లె మండలంతిమ్మసముద్రం గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పాదయాత్ర చేపట్టారు. రెండువ రోజు పాదయాత్రలో భాగంగా పీలేరులో తెలుగుదేశం నాయకుడు మౌర్య రెడ్డికి లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుమల మదనమోహన్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తలతో కలిపి గజమాలవేసి దుశ్యాలవ తో సత్కరించి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.
మౌర్య రెడ్డి మాట్లాడుతూ తన మేనమామ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఎమ్మెల్యే గెలిస్తే తిరుమల పాదయాత్రగా వస్తానని మొక్కుకొన్నానని కావున సొంతం మండలం నుండి పాదయాత్రగా తిరుమలకు బయల్దేరి దేవదేవుడు అయినటువంటి కలియుగం శ్రీ వెంకటేశ్వర స్వామికి సన్నిధికి మహా పాదయాత్రగా మండిపల్లె అభిమానులతో కలిసి వెళ్లడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.
మౌర్య రెడ్డి గారు మాట్లాడుతూ పాదయాత్ర అనంతరం ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వ తప్పిదాలు, వ్యతిరేకతను ప్రజలకు తెలుపుతూ ప్రజా సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు మరియు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనలు మేరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవఅందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్,రవిశంకర్ రాయల్, ఆర్కే హేమంత్, కిట్టు, రెడ్డి కుమార్ ఉమా శంకర్ రెడ్డి, జనార్ధన్, శంకర, వంట మాస్టర్ వేణు, తెలుగుదేశం పార్టీ నాయకులు,మండిపల్లి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిఘా సంస్థల పనితీరును మెరుగు పరచాలి.

**పోలీస్ శాఖ నుండి "అనిశా" ను వేరు చేయండి..**

**రాజకీయ ఒత్తిడి లేని పోలీస్ విధులను సంస్కరించండి ..**

**నేర రహిత సమాజం కై గ్రామ కమిటీలను నియమించండి.**

**మేడా శ్రీనివాస్ , సూచనలు..**

**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..**



**రాజమహేంద్రవరం: మీ వార్త ప్రతినిధి:** నేర పరిశోధన ను సాధారణ పోలీసులు నుండి వేరు చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నిఘా వ్యవస్థలు నేర సమాచారాన్ని సేకరించటంలో నైపుణ్యతను కోల్పోతున్నారని , సమాజంలో మత్తు ప్రధార్ధాలు , నకిలీ సరుకుల ముఠాల అక్రమాల ప్రమాదాలను గుర్తించటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు . నిఘా విభాగాల్లో పని చేస్తున్న కొంతమంది దిగువ స్థాయి వారికి సరైన అక్షర విజ్ఞానం తో పాటుగా అందుబాటులో ఉన్నటు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం ఉపయోగించుకోవటం చేత కావటంలేదు . స్థానిక సమాచారాన్ని లౌక్యంగా స్నేహ బావంతో రాబెట్టుకునే వద్ద కూడా అహం తో విలువైన సమాచారాన్ని సేకరించలేక పోతున్నారు . శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత గలది నిఘా విభాగం అని మరిచిపోతున్నారు. కేవలం జీతం కోసమే పని చేస్తున్నట్టుగా విధులు నిర్వహించడం బాధాకరమని , చేసే పనిలో సోషల్ రెస్పాన్సిబులిటీ కనపడక పోవటం బాధాకారం . పౌరులకు, సమాజానికి ఎంతో బాధ్యతగా రక్షణ కల్పించాల్సిన విభాగాల్లో నిఘా విభాగం అత్యంత కీలకమైనదని వీరు మరువ కూడదు . నిఘా విభాగాల అజగ్రత్త , నిర్లక్ష్యం కారణంగా జరిగే నేరాలు , ఘోరాలు యాదేచ్ఛగా జరుగుతున్నాయని , అందుకు సంబందించిన రక్షణపై నిఘా విభాగలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం అశ్యాస్పందంగా బావించాలి . నిఘా విభాగాల్లో విధులు నిర్వహించే వారు హాజరు పట్టికకు ఇచ్చే ప్రాధాన్యత సామర్ధ్యనికి ఇవ్వకపోవటం దురదృష్టం . నిఘా సంస్థలకు ప్రభుత్వాలు సహకరిస్తే ఏ ఒక్క నేరం కూడా జరగని విధంగా దమ్ము చూపించే దృడమైన సత్తా మన నిఘా వ్యవస్థల వద్ద వున్నప్పటికి రాజకీయ అవినీతి కాలుష్యంతో నిఘా వ్యవస్థలకు గ్రహణం పట్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.అవినీతి లో ఎక్కువగా ఆరోపణలు వెల్లు ఎత్తుతున్న పోలీస్ శాఖనే అవినీతి నిరోధక శాఖ(అనిశా)తో కలిసి విధులు నిర్వహించడం కారణం అవినీతిని నియంత్రించ లేక పోతున్నారని , సత్ఫలితాలు రావటం లేదని , ప్రతి ప్రభుత్వ శాఖ లోను అవినీతి సొమ్ములు ఇవ్వనిదే ఏ ఒక్క పని కాదనేది జగమెరిగిన సత్యం అని , సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ ల కార్యాలయాల వద్ద లంచం అడిగితే మాకు ఫోన్ చేయండి అంటు అనిశా వారు పెట్టే బోర్డులను చూసే ప్రజలు , ఆ కార్యాలయాలకు వచ్చే వారు ఆ ప్రకటలను చూసి నవ్వుకుంటున్నారు . కొంతమంది అయితే "అనిశా" మూలంగా సామాన్యులకు ఏ ఒక్క ఉపయోగం లేక పోయిందని , అవినీతికి బాగా అలవాటు పడిన కొంతమంది పోలీస్ లకే అనిశా లో విధులు నిర్వహించడం దొంగే దొంగ దొంగ అన్నట్టుగా వుందని బాహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు . అనిశా వారి కంటికి ఎప్పుడు దిగువ స్థాయి సిబ్బంది మాత్రమే కనపడతారని , అప్పుడప్పుడు మొక్కు బడిగా ట్రాప్ లు వేసి జైలుకు పంపుతారని , అది కూడా ఎక్కువగా ఇతర శాఖలకు సంబందించిన దిగువస్థాయి సిబ్బందినే పట్టుకుంటారనే బలమైన విమర్శలు సైతం అనిశా పై వున్నాయి . అధికారి , ఉన్నత అధికారి అవినీతిని ప్రోత్సహించక పోతే ఏ దిగువస్థాయి సిబ్బంది లంచాలు తీసుకునేటందుకు సాహసించరని , కొన్ని కొన్ని అనిశా ట్రాప్ లు కోర్టులో కేసులు బలహీన పడే విధంగా ముద్దాయిలకు అనుకూలంగా కేసును నీరుగార్చటం కూడా ఈ తరహా అధికార దుర్వినియోగ చర్యలకు కారణం అవుతుంటాయి . సాధారణ పోలీస్ గా పనిచేస్తున్న సమయంలో అనిశా కేసులో పట్టుబడి జైలుకు వెళ్లి కాల క్రమంలో తిరిగి అనిశా లోకే బదిలి పై వచ్చి విధులు నిర్వహించటం ఆశ్యాస్పదంగా ఉంటుంది . ప్రభుత్వం పోలీస్,అనిశా లను ఒకే శాఖగా నిర్వాహణ జరుపటం కారణంగా మంచి ఫలితాలు లేకపోగా అవినీతి రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు . అనిశా నిర్వహణకు ప్రభుత్వ ధనం ఏటా 100 కోట్లు నిరుపయోగంగా వృధా అవుతుందనేది యాదార్ధ ఘటన . అనిశా లో బాధితుల ఫిర్యాదులు గుట్టలు గుట్టలుగా పేరుకుపోవటం తప్ప బాధితులకు మేలు జరిగిన సంఘటనలు లేకపోతున్నాయి . అనిశా ను పోలీస్ శాఖ కు సంబంధం లేని విధంగా ఒక ప్రత్యేక విభాగన్ని ఏర్పాటు చేస్తేనే అవినీతి నియంత్రణ సాధ్యం అవుతుందని అనేకమంది మేధావులు , శాస్త్రవేత్తల అభిప్రాయాలు , సూచనలు వున్నాయి . అవినీతి నియంత్రణపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోయింది . పోలీస్ - అనిశా లను వేరు చేయనంత కాలం అవినీతి పెరగటం తప్ప నియంత్రణ సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.నిరంతరం మానసిక ఒత్తిడితో నిండి ఉన్నటువంటి పోలీస్ విధులకు రాజకీయ ఒత్తిడిలు తొడయ్యి పోలీసుల మానసిక పరిస్థితులను అనారోగ్యాలకు , ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని , పోలీస్ లలో దిగువస్థాయి ఉద్యోగిని బానిసగా కాకుండా గౌరవం గాను, ఆప్యాయత తోను పలకరించే విధంగా ఉన్నత అధికారులు తీరు ఉంటేనే పోలీసులు రెట్టించిన ఉత్సాహంతో త్వరిత గతిన నేరాలను చెందించగలరని , పోలీసులకు ఒక ప్రక్క రాజకీయ ఒత్తిడిలు , ఉన్నత అధికారుల వేదిపులు పోలీస్ వారి వ్యక్తిగత జీవితాలకు పెను ప్రమాదాలను కలిగిస్తున్నాయి . పోలీస్ ఉద్యోగం భయంతో చేసేది కాదని , బాధ్యతతోను చేసేదని గుర్తించాలి . రాజకీయ ఒత్తిడిలు , అధికారుల ఆదేశాల అమలుపై దృష్టి పెట్టాలో , శాంతి భద్రతల సమస్యలపై దృష్టి సారించాలో సాధారణ పోలీసులకు అర్ధం కాక ప్రజల్లో వ్యతిరేకతను మూట గట్టుకుంటున్నారు . రాజకీయ పాలకుల సౌలభ్యార్ధం ప్రోటోకాల్ పోలీస్ లను ప్రత్యేకంగా నియమించుకోవాలని , ఉన్నత అధికారులు దిగువస్థాయి పోలీస్ లపై ఆప్యాయ్యతను కనపరచి వారి ఆత్మగౌరవానికి తోడ్పాటునివ్వాలని , తద్వారా మెరుగైన శాంతి భద్రతలు , ప్రజల మన్ననలు పోలీస్ లకు దక్కుతాయని , నేరాలు తగ్గుముఖం పట్టే పరిస్థితులు ఏర్పడతాయని , ఈ తరహా సంస్కరణలు పై దృష్టి సారిస్తే అసంతృప్తితో విధులు నిర్వహించే పోలీసులు సైతం నిజాయితీగా విధులు నిర్వహించి కుటుంబాలతో సంతోషకరమైన జీవితాలు గడుపుతారని ఆయన ధీమా వ్యక్త పరిచారు .ఎప్పటి కప్పుడు నేరాలు తగ్గుముఖం పట్టే విధంగా ప్రభుత్వం , పోలీసులు కొత్త కొత్త వ్యూహాలను అన్వేషించాలని , భద్రత వున్న చోటనే వ్యవస్థ భద్రతగా వుంటుందని , రాజకీయ ఒత్తిడిలకు , వేధింపులకు తలోగ్గి ఎంతో గొప్ప గొప్ప ఆశయాలు, లక్ష్యాలు ఉన్నటువంటి పోలీస్ ఉన్నత అధికారులు సైతం నిరుత్సాహంతో మెరుగైన విధులపై దృష్టి సారించలేకపోవటం బాధాకరం . నేరాలు తగ్గుముఖం పట్టాలంటే పోలీసులకు , ప్రజలకు మధ్య సాన్నిహిత్యం ఉండాలి , ఆ సంబంధాలు ప్రేమగాను , ఆప్యాయత గాను వుండే విధంగా పోలీసులు ప్రజలతో ఇమిడిపోవాలి. నేరాలు వేగంగా తగ్గటానికి ప్రత్యేక మార్గాలను అన్వేషించే దిశగా ప్రభుత్వం , పోలీస్ శాఖ అడుగులు వేయాల్సిన గురుతర భాద్యతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఆసన్నమైనదిగా ఆలోచించాలి . అందులో భాగంగా గ్రామ కమిటీలను నియమించాలి , పోలీస్ లకు ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేయటం వరకు మాత్రమే భాద్యతను అప్పగించి నేర పరిశోధనకు ఒక ప్రత్యేక మైన ఇన్వెస్టిగేషన్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసిన నాడే నేరాలు నియంత్రింపబడతాయి . నేరస్తులకు ఖచ్చితమైన శిక్షలు విధింపబడతాయి . కేవలం జీతాలు కోసమే ఉద్యోగాలు చేస్తేనే చాలు అనుకుంటే వ్యవస్థతో బాటుగా సమాజం , మనం, మన బిడ్డలు సైతం తీవ్రంగా నష్ట పోతామని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు , లంక దుర్గప్రసాద్ , దుడ్డే త్రినాద్ , వర్ధనపు శరత్ కుమార్ , ఆకుల మణికాంత్ , మోర్త ప్రభాకర్, దుడ్డే త్రినాద్ , వల్లి శ్రీనివాసరావు, దోషి నిషాంత్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , సుంకర వెంకట భాస్కర రంగారావు, చల్లా సాంబశివరావు, అడపా శేషగిరి , మాసా అప్పాయమ్మ , కుడుపూడి పార్ధసారధి , దోషి మోక్ష, దోషి సుజల్ , తదితరులు పాల్గొనియున్నారు.

# శ్రీరామ ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా ఎంపికైన పతివాడ.రామరాజు

**రాజమహేంద్రవరం: మీ వార్త ప్రతినిధి:** స్థానిక ఆర్యాపురం,రాజమహేంద్ర వరం నందు శ్రీరామ ఉత్సవ సమితి కార్య వర్గ సమావేశం శ్రీ రాజేంద్ర సేవా సమితి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా 2025 ఏప్రిల్ 6 న శ్రీరామ నవమి రోజున జరగబోవు భారీ బైక్ ర్యాలీ ఉత్సవము కొరకు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈసారి ఇరవై ఐదు వేల బైక్ లతో ఈ కార్యం జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆ తదనంతరం రాబోవు రెండు సంవత్సరాలకు కొత్త కార్యవర్గమును ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పతివాడ.రామ రాజును,ఉపాధ్యక్షులుగా టెడ్లెన్స్ ఐ.టీ.సొల్యూషన్స్ అధినేత రాంకుమార్.రామదేవును మరియు సత్య దేవ నర్సరీ పుల్లా.రాజశేఖర్ ను ,కార్యదర్శి గా ప్రముఖ వ్యాపారి యడ్లపల్లి .అయ్యప్ప స్వామిని , సహ కార్యదర్శి న్యాయ వాది శ్రీమతి.కె.ఎల్. భవాని నీ , కోశాధికారిగా ఆడిటర్ శ్రీ తాడోజు.సాయి కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులుగా శ్రీ దినేష్ వైష్ణవ్, మదర్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ అధినేత శ్రీ గండేపూడి.సురేష్ , ప్రముఖ న్యాయవాది.తవ్వల.వీరేంద్రనాథ్,ప్రముఖ సేవా సంస్థ శ్రీ అమ్మఒడి సేవా తరంగిణి వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ అలికాని.సత్య శివ కుమార్ తదితరులను ఏర్పాటు చేశారు.



# శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి జాతర కు తరలి రండి తల్లి దీవెనలు పొందండి...... ఆలయ కమిటీ




**ముమ్మిడివరం ఫిబ్రవరి 18 మీవార్త స్టాఫ్ రిపోర్టర్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి లో కొలువై యున్న శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మ వారి జాతర మహోత్సవాలు 19:02:2025 నుండి 23:02:2025 వరకూ జరుగును. అమ్మ వారి దేవాలయం స్థాపించి 51 సంవత్సరాల పూర్తైన సందర్భంగా దేవాలయ ప్రాంగణం అంతా భారీ సెట్టింగులు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మ వారిని దర్శించు కోవడానికి రోజూ భక్తులు వస్తుంటారు ఏ జన్మలో చేసుకొన్న పుణ్యమో నీ సన్నిధిలో జన్మించే అదృష్టం మాకు ఇచ్చావు తల్లీ అని చెయ్యేరు గున్నేపల్లి ప్రజలు అమ్మ వారిని నిరంతరం భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. పిబ్రవరి 23 ఆదివారం అమ్మవారి జాతర ఉదయం అన్నసమారాదన అనంతరం మేళ తాళాలతో, కళాకారులతో భారీ ఊరేగింపు జరుగుతుందని చెయ్యేరు గున్నేపల్లి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు తెలియజేశారు.

# నీరుపూడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ బుచ్చిబాబు



**కాట్రేనికోన ఫిబ్రవరి ((సురేష్ మీ వార్త విలేఖరి )** మండల పరిధిలో చిలకాయ చెరువు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నీరుపూడి రవికుమార్ తండ్రి నీరుపూడి సత్యనారాయణ మరణించగా వారి కుటుంబ సభ్యులను ముమ్మడివరం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు ) పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క మండలం ఇంచార్జ్ దాట్ల పవన్ ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మండలం ఇంచార్జ్ వెంట్రు సుధీర్, పి ఎస్ ఎన్ రాజు గెద్దనపల్లి సర్పంచ్ దంతూరి కృష్ణంరాజు పెరిచర్ల బాస్కరరాజు వాసంశెట్టి రాజేశ్వరావు,సత్తాల ప్రసాద్,గోడి వెంకట్రావు,సంసాని గంగాధర్ పి.టి వర్మ, బీర అంబేద్కర్ కాశి జ్యోతిబాబు,కోరుమిల్లి రాంబాబు మోకా అప్పారావు, కమజు లక్ష్మణ్ పరమట వెంకటేష్ చెల్లూరి సుభాష్ కాజా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ాతల సహకారంతో పోలీస్ స్టేషన్ ఆధునీకరణ





**పిబ్రవరి 18 (చినబాబు మీ వార్త) ప్రతినిధి** మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో దాతల సహకారంతో ఆధునీకరించిన సీఐ రూమ్ ను రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ ప్రారంభించారు. అదే విధంగా రిసెప్షనిస్ట్, ఉమెన్ హెల్ప్ డెస్క్ లను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇక్కడి పోలీస్ స్టేషన్ ను మరింత విశాలమైన ప్రదేశం లో నూతనంగా నిర్మించాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ సురేష్, రూరల్ సీఐ దొర రాజు, టౌన్ ఎస్.ఐ హరికోటి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# పేరాబత్తులకు మద్దతుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**ముమ్మిడివరం డిసెంబర్ 18 ( ఆంధ్ర రేఖ ప్రతినిధి )** మండల పరిధిలోని కర్రివాని రేవు గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో కర్రివానిరేవు తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు రేఖల రాంబాబు కుంచే వరప్రసాద్ మట్టా రాహుల్ అడ్వకేట్ వల్లి బాబా మరియు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెడన మండలం లో ని స్కూల్స్ పిల్లలకు బాలల హక్కులు వివరణ

**ఏ. పి. హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ డాక్టర్ గోవాడ**



**పెడన మీ వార్త విలేఖరి** పెడన మండలం లో మండల పరిషత్, జిల్లా హై స్కూల్ లో ఈ రోజు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్. గోవాడ. ప్రశాంతి నందమూరు, పెనుమల్లి తోటమూల గ్రామ లో ఉన్న స్కూల్ పిల్లలు కు బాలల హక్కులు, విద్యా హక్కులు బాల్య వివాహ చట్టలు పైన అవగాహనా కలిపించడం జరిగింది ఈ కార్యక్రమం లో స్కూల్ హెడ్ మాస్టర్ ఉపాధ్యాయనీ ఉపాధ్యా యులు పాలుగోన్నారు.

# కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యం

కూటమి అభ్యర్థి పేరాబత్తులకు మద్దత్తు గా క్రీడా మైదానాలు.. విద్యాసంస్థలు... బార్... అసోసియేషన్ పలు గ్రామాలు వార్డుల్లోనూ...

మంత్రి సుభాష్ ప్రచారం





**రామచంద్రపురం, ఫిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో ప్రచార జోరు మరింత ఊపందుకుంది. అలుపెరగని ఆత్మవిశ్వాసంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం వేకువజాము నుంచే ఎన్నికల ప్రచారానికి తెర తీశారు. రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా మైదానంలో పట్టభద్రులైన క్రీడాకారులను, వాకర్స్ ను నేరుగా కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం మంత్రి సుభాష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి రామచంద్రపురంలోని కోర్టుల ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ సమావేశపు హాలులో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర న్యాయవాదులతో సమావేశమై కూటమి అభ్యర్థి రాజశేఖర్ కు ఓటు వేయాలని కోరారు. ఈనెల 27న ప్రతిష్టాత్మకంగా జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను బలపరుస్తూ పట్టభద్రులంతా ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు మద్దతు తెలిపారు. అనంతరం స్థానిక భాష్యం విద్యాసంస్థల్లో పనిచేస్తున్న యాజమాన్యాన్ని,సిబ్బందిని కలిసి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ వివరాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటు, నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు చేస్తున్న కృషిని ఓటర్లకు వివరించారు. విద్యా రంగ సమస్యలపై, పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి సుభాష్ కోరారు. అలాగే రామచంద్రపురంలోని పలు వార్డుల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను, మైనారిటీ నాయకులను కలిసి కూటమి అభ్యర్థికి ప్రతి ఒక్కరు ఓటు వెయ్యాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో దళిత యువకునిపై దాడిని ఖండిస్తూ నిరసన



**కాత్రేనికోన డిసెంబర్ 18:(సురేష్ మీ వార్త విలేఖరి)** తమిళనాడు రాష్ట్రంలో శివ గంగ జిల్లా కు చెందిన అయ్యప్ప స్వామి అనే దళిత యువకుడు బుల్లెట్ వాహనంపై తిరగటాన్ని జీర్ణించుకోలేని కొంతమంది అగ్రకుల యువకులు స్వామిని రెండు చేతులు నరికి వేయడం దారుణమైన చర్యని కాత్రేనికోన మండల దళిత నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల రెవిన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు దేశ ప్రధాని, వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని ఖండించవలసిన అవసరం ఉందని, తక్షణం నిందితులను కఠినంగా శిక్షించాలని వీరు డిమాండ్ చేశారు. అంతకు ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గెల్లా రాజేంద్రప్రసాద్ అయితా బత్తుల పండు బాబు గంటి శ్రీధర్ బాబు గిడ్ల శ్రీనివాస్, అయితా బత్తుల శ్రీనివాస్ గిడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఊటుకూరి సుబ్రహ్మణ్యం



**అమలాపురం, పిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బండారులంక కు చెందిన వస్త్ర వ్యాపారి ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నియమితులయినారు. వీరిని అయన నివాసంలో భీమవరం శ్రీ అమ్మ సిల్క్స్ అధినేత శ్రీ మావూరి సుందర్ రావు, పలువురు దేవాంగ ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఖైదీల సమస్యలకు ఉచిత న్యాయవాదులనుఏర్పాటు చేస్తాం

అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ

కార్యదర్శి శివప్రసాద్ యాదవ్.






**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** సబ్ జైలు లోని ఖైదీలందరికీ కూడా తమ సమస్యల పరిష్కారం కొరకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అనంతపురం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సబ్ జైలును వారు ఆకస్మికంగా తనకి నిర్వహించారు. అనంతరం జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బ్యారెకులు, వంటగది, ఖైదీల గదులు, కార్యాలయ గదులను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీల రిజిస్టర్ను తనిఖీ చేశారు. ఖైదీలుగా మీరు సబ్ జైలులో మంచి ప్రవర్తనగా ఉండాలని, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి వ్యక్తిగా మెలగాలని సూచించారు. నాణ్యమైన భోజనాన్ని ఖైదీలకు వడ్డించాలని, అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండే విధంగా చర్యలు గైకొనాలని సబ్జెక్టు బ్రహ్మారెడ్డికి సూచించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి సబ్జైల్ అధికారి వద్ద మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, బిల్లే రవీంద్ర, ప్యారా లీగల్ వాలంటీ ర్ షామీర్ భాష, సబ్ జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ 398 వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి..

చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘం.



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** చత్రపతి శివాజీ 398వ జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘము, సకుల సాలే సమాజము, అంబా భవాని ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని సాలే వీధిలో గల అంబా భవాని దేవాలయంలో ఈ వేడుకలు యొక్క పూజలు నిర్వహిస్తామని తెలిపారు. విశిష్ట అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ కుండా చౌడయ్య, స్వకుల సాలె మహిళా సంఘం అధ్యక్షురాలు గాయ క్వాడే చంద్రకళ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ప్రకాష్, అనిల్ కదం, జి. గంగాధర, వెంకటేశులు, సరోధి కృష్ణమూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. జ్యోతి ప్రజ్వలన, శివాజీ చిత్రపటం ఆవిష్కరణ, తదుపరి శివాజీ చిత్రపటంతో బ్రహ్మోత్సవం, మండల పరిధిలోని గొట్లూర్ లో గల విగ్రహానికి చీరాభిషేకం పుష్ప అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి, గంగాధర్, ఉపాధ్యక్షులు మరాఠా జాదవ్ హరి, సహకార దర్శి జుజారు నాగరాజు, గౌరవ అధ్యక్షులు సరోదే కృష్ణమూర్తి, కేహెచ్. రాజా, కే హెచ్. జగదీష్ పాల్గొన్నారు.

## అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు పెట్టండి:

ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

రాష్ట్రంలో మొత్తం పోలీస్ స్టేషన్ల సంఖ్య 1,392


1,001 స్టేషన్లలోనే సీసీ కెమెరాల ఏర్పాటు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలన్న హైకోర్టు




**అమరావతి, పిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,392 పోలీస్ స్టేషన్లు ఉంటే... కేవలం 1,001 స్టేషన్లలోనే సీసీ కెమెరాలు ఎందుకు పెట్టారని ప్రశ్నించింది. మిగిలిన స్టేషన్లలో కెమెరాలు ఎందుకు పెట్టలేదని నిలదీసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని పీఎస్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. జైళ్లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరుపై కూడా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గతంలో కూడా పీఎస్ లు, జైళ్లలో సీసీ కెమెరాలపై హైకోర్టులో విచారణ జరిగింది. అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అప్పట్లోనే హైకోర్టు ఆదేశించింది. అయితే, పీఎస్ లు, జైళ్లలో సీసీ కెమెరాలను అమర్చినప్పటికీ నిర్వహణ, సాంకేతిక కారణాల కారణంగా చాలా కెమెరాలు పని చేయడం లేదు. దీంతో, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలులో పురోగతి లేదంటూ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలయింది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి మరోసారి కీలక ఆదేశాలను జారీ చేసింది.

## పాల ఉత్పత్తి దారుల అభ్యున్నతి మరియు ఆర్థిక అభివృద్ధికి కృషి



**పెడన నియోజకవర్గం, మీ వార్త విలేఖరి** మణిమేశ్వరం, అర్తమూరు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘాలను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు గారు సందర్శించి పాల ఉత్పత్తి దారుల సమస్యలు అడిగి తెలుసుకొని పాల ఉత్పత్తి దారులకు మేలైన యాజమాన్య పద్ధతులు, మరియు మెరుగైన పశుపోషణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గారు మాట్లాడుతూ మన గ్రామాలు మన రైతులు మన పాలు మన సంస్థ మన వినియోగదారులు అనే నినాదంతో మన పాడి రైతుల లాభాలు కోసం రైతుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వడానికి పాల ధరను బోనసు ను పెంచడం జరిగినది. పాల ధర బోనస్ తో కలుపుకుని కేజీ ఫ్యాట్ నకు 902 రూపాయలు ధర ఇవ్వటం జరుగుతుంది. పాల ధర మరియు బోనస్ కాకుండా వెల కట్టలేని పశు ఆరోగ్యం కోసం పశు వైద్య శిబిరాలు తో పాటు పశువులకు ఇన్సూరెన్స్ పాడి రైతులకు %రాజు% ఇన్సూరెన్స్ కళ్యాణమస్తు, క్షీర బంధు, ప్రతిభ వంటి పథకాల తో పాటు పాడి రైతుల కోసం ఆరోగ్య వైద్య శిబిరాలు, మంచి నాణ్యమైన బ్రీడెడ్ సెమెన్, నాణ్యమైన పశుదాణా, జలగ మందులు మినరల్ మిక్చర్ ,సూపర్ నేపియర్ గడ్డి కణుపులను రైతుల గడప వద్దకు ఇస్తూ పాడి పశువుల ఆరోగ్యమే పాడి రైతుల అభివృద్ధిగా భావించి ఈ సర్వీసులను ఇవ్వడం జరుగుతుంది. పాడి పశువులలో వచ్చే తిరగ పొల్లుట సమస్యను తగ్గించడం, పాడి పశువుల్లో న్యూట్రిషన్ డెఫిషియన్సీ తగ్గించడం, పాడి పరిశ్రమ మీద పాడి రైతులలో అవగాహన కల్పించడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు మరియు పెడన %గ్రాజ% సభ్యులు అర్జా వెంకట నగేష్ గారు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కాగిత జయరాం గారు, గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ గారు, సంఘ అధ్యక్షురాలు తంగేళ్లమూడి వెంకట కుసుమ కుమారి గారు, సూపర్ వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్ గారు, వేతన కార్యదర్శులు రాధ కృష్ణ, ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులు మరియు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.


## ఆరోగ్యశ్రీ రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

మంత్రి నియోజకవర్గ హరీష్ బాబు సూచన.



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం :-** బత్తలపల్లి, ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలు పొందే రోగుల పట్ల,సంబంధీకులు పట్ల దురుసుగా ప్రవర్తించిన, విధులలో అలసత్వం వహించిన చర్యలు తప్పవని మంత్రి సత్య కుమార్ యాదవ్ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు. ఆరోగ్య మిత్రలకు సూచించారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఆర్తో వార్డులో చికిత్స పొందుతున్న పోట్లమర్రి గ్రామానికి చెందిన కుమ్మర మదనాపు ఆదినారాయణను బిజెపి నాయకులతో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పరామర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకంలో రోగుల పట్ల కుటుంబీకుల పట్ల ఆరోగ్య మిత్రలు వ్యవహరిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ సమయంలో ఆరోగ్య మిత్ర బాలాజీ వ్యవహరించిన దురుసు ప్రవర్తనపై హరీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత ఆరోగ్య మిత్ర జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవితో ఫోన్లో ఆరోగ్య మిత్ర వ్యవహార శైలిపై వివరణ కోరారు. ఆరోగ్య మిత్ర దురుసు ప్రవర్తన వల్ల, పత్రికలలో ఆరోగ్యశ్రీ అమలుపై వ్యతిరేకత వార్తలు వస్తే ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. సిబ్బంది పనితీరు, విధులలో అలసత్వం విడనాడి ఆరోగ్య శ్రీ పథకంకు అపవాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఆసుపత్రికి వచ్చినప్పుడు రోగులు బాధలలో ఉంటారని వారి పట్ల మానవత్వాన్ని కనబరిచి మంచి మనసుతో వివరాలు తెలుసుకొని ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ చేయాలని ఆరోగ్య మిత్రలకు సూచించారు. బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో ఇప్పటికే పలుమార్లు ఆరోగ్య మిత్రల పట్ల ఫిర్యాదులు అందాయని ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని విధులు నిర్వర్తించి ఆరోగ్యశాఖకు,మంత్రి సత్య కుమార్ యాదవ్ కు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి కన్వీనర్ ఆకులేటి భాస్కర్,కావేటి మల్లికార్జున,డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ధర్మవరం పట్టణ బిజెపి అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, సాకే ఓబులేసు, పోతుకుంట రాజు,రాధాకృష్ణ, రామాంజనేయులు,చిన్న లింగమయ్య పెద్ద లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోగి రమేష్ కు స్వాగతం పలికేందుకు విస్తృత ఏర్పాట్లు



**పెడన :మీ వార్త విలేఖరి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ గారికి ఘన స్వాగతం పలికేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు, విస్తృత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పెడన నియోజవర్గం కృత్తివెన్ను మండలంలో పడతడిక గ్రామపంచాయతీలో బుధవారం జరిగే ఓ వివాహ కార్యక్రమంలో జోగి రమేష్ పాల్గొనున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత ఏడాది జనవరి మాసంలో జోగి రమేష్ కు పెనమలూరు శాసనసభ సీటు కేటాయించారు. ఎన్నికల అనంతరం పెడన నియోజకవర్గానికి మొదటిసారిగా విచ్చేస్తున్న జోగి రమేష్ కు ఘన స్వాగతం పలికేందుకు ఆయన అభిమానులు సిద్ధమవుతున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు గూడూరు మండలం తరకటూరు వద్ద జోగి రమేష్ కు అంగరంగ వైభవంగా స్వాగతించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తరకటూరు నుంచి గూడూరు, పెడన, బల్లిపరు ముంజులూరు, నందమూరు, అత్తమూరు, బంటుమిల్లి మీదుగా పడతదిక వరకు భారీ వాహనాల శ్రేణితో ర్యాలీ నిర్వహించేందుకు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఆయన అభిమానులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే గూడూరు నుంచి పడతడక వరకు జోగి రమేష్ అభిమానులు భారీ స్థాయిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ గారు గత ఐదేళ్లుగా కోట్లది రూపాయలు ఖర్చు చేసి నియోజకవర్గలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఆయన నియోజకవర్గానికి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేశారు. నియోజవర్గ వ్యాప్తంగా జోగి రమేష్ గారికి బలమైన క్యాడర్ ఉంది. వీరందరూ జోగి రమేష్ గారికి స్వాగతించేందుకు తరలి వెళ్తున్నట్టు తెలిసింది.

# ఈ-శ్రమ్' లో అసంఘటితం

**జిల్లాలో రెండు లక్షల అసంఘటతకార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి:-** ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్లు అసంఘటిత రంగ కార్మికులను నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్‌హాలు నందు జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ, జిల్లా సమన్వయ కమిటీ మరియు జిల్లా స్థాయి అమలు కమిటీతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ ఆఫీసర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల లక్ష మంది అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు, వ్యవసాయ అనుబంధ రంగాలలో చిన్న , సన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు, తాపీ మేస్త్రులు, శాంత్రి వర్కర్స్, ఎలక్ట్రిషన్, ఇసుక బట్టీలో పనిచేసే కూలీలు, రిక్షావారు, టైల్స్ పనిచేసేవారు, భవన నిర్మాణ కార్మికులు, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, కుమ్మరి ,కమ్మరి, స్వర్ణంలో పనిచేసే కార్మికులు, తోపుడు బండ్ల, వీధి వ్యాపారస్తులు, గుర్తించాలని తెలిపారు, ఉపాధా హామీ పథకంలో పనిచేసే కార్మికులందరూ -శ్రమ్ కార్డుల నమోదుకు అర్హులు తెలిపారు. మధ్యాహ్న భోజనం కార్మికులందరినీ కూడా అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని అందుకు ఎంతమందో అర్హులు ఉన్నారో డీఈఓ జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు, చేనేత కార్మికులను, అంగన్వాడి కార్మికులను నమోదు చేయాలని ఆదేశించారు. చేరిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు నంబరు యూనివర్సల్ అకౌంట్ నంబర్ కార్డు జారీ చేస్తారని. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వ సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు వర్తిస్తాయి అని తెలిపారు.ఇందులో నమోదైన ప్రతి కార్మికుడుకు ఒక ఎడాది పాటు ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ప్రయోజనాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంపై విస్తృతంగా అయ్యా శాఖలు హెచ్ ఓ డీ లు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, ఇండస్ట్రీ జిఎం నాగరాజు, పిడి విజయేంద్రప్రసాద్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి పీఠం పోస్టర్ ను ఆవిష్కరించిన మండల అధికారులు.

**తహసిల్దార్ కారం.సుబ్బారావు ఎంపీడీవో. ప్రేమ్ సాగర్ సిఐ కన్నప్ప రాజు గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి.**



**మీవార్త ,ఎటపాక,ఫిబ్రవరి 18, అల్లూరి జిల్లా:**మండలం ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ అష్టలక్ష్మి యాగం పోస్టర్ ను ఎటపాక మండల తాసిల్దార్ కారం సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు,చేతుల మీదగా శ్రీ అష్టలక్ష్మి యాగం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైనటువంటి కార్య క్రమంలో పాల్గొని అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని మండల అధికా రులకు ఇన్విటేషన్ ను అందించి వారి చేతుల మీదగా పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.అంతేకాకుండా ఆడవాళ్ళ కోసం సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం, హయగ్రీవ యాగం, మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ, మరియు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి నక్కా భాస్కరరావు( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ లో ఇలాంటి హెల్పర్లు ఉండకూడదని రైతులు విజ్ఞప్తి



**సంగారెడ్డి ( మీ వార్తన్యూస్ ప్రతినిధి విష్ణు ) ఫిబ్రవరి 18** హత్నూర విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులకు ఎలాంటి సేఫ్టీ లేకుండా పని చేస్తున్నారని అనుకోకుండా విద్యుత్ సరఫరా ఎక్కడన్నా తగిలి పొరపాటున ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.విద్యుత్ అధికారులు ఎవరు దీనికి బాధ్యత వహిస్తారని ఈ మధ్యకాలంలో అక్కడక్కడ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి లైన్మెన్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎల్సీ కోసం లైన్మెన్లు స్వయంగా ఇలాంటి లైన్ ఆపరేటర్ ఫోన్ చేస్తే ఒక లైను బంద్ చేసేది కాకుండా వేరే లైను బంద్ చేసి లైన్మెన్ రైతుల ప్రాణాలు తీస్తున్నటువంటి ఇలాంటి లైన్ ఆపరేటర్ సంగ్రామ్ సబ్ స్టేషన్ నుండి తీసివేయండని అధికారులు ను కోరుతున్నారు హత్నూర సబ్టేషన్ లో ఇది పనితీరు ఏఈ వెంబడే వీరిపై చర్యలు తీసుకుని విధుల నుంచి తప్పించాలని అధికారులను కోరుతున్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజకీయ అనుభవం ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తుంది

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రె పాటి గోపీచంద్**

**మచిలీపట్నం మీ వార్త విలేఖరి**



పట్టభద్రులు తమ ఓటుద్వారా రాష్ట్రరూపురేఖలు మార్చబోతున్నారని, పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు భారీ మెజార్టీ అందించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, పట్టభద్రుల గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ పరిశీలకులు, వం గా సాంబిరెడ్డి, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం పరిశీలకులు, లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు ఉన్న మచిలీపట్నం నగరంలో నోబుల్ కాలేజ్, హిందూ కాలేజ్ లలో కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తరపున గొర్రెపాటి గోపీచంద్, వం గా సాంబిరెడ్డి,లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులుముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాముఖ్యత తెలియచేస్తూ, బ్యాలెట్ నమూనాతో ఓటు వేసేవిధానాన్ని వారు పట్టభద్రుల ఓటర్లకు వివరించాము అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి భారీ మెజారిటీ రావాలని, అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు బాధ్యతతో తన ఓటును వినియోగించుకోవాలని వారు పట్టభద్రుల ఓటర్లకు సూచించారు. ఆలపాటి రాజకీయాలకు అతీతంగా ప్రజల్లో ఒకడిగా మెలిగే వ్యక్తని, కూటమిప్రభుత్వం అన్నీ ఆలోచించాకే ఆయన్ని ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ మండలిలో కాలుమోపాక, ప్రజలకోసం నిత్యం పనిచేస్తాడన్నారు. విద్యార్థి దశ నుంచే ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాడని, ఆ అనుభవం ప్రజాసంక్షేమానికి, చదువు కున్న పట్టభద్రులకు అన్నివిధాల ఉపకరిస్తుందనే నమ్మకం తమకు ఉందని గొర్రెపాటి గోపీచంద్, వం గా సాంబి రెడ్డి, సాయిరాం ప్రసాద్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మచిలీపట్నం అభివృద్ధిలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లతోపాటు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహాయ సహకారాలతో కూడా చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర కార్పొరేషన్ కార్పొరేటర్, దేవరపల్లి అనిత, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ళ వెంకట కాంతారావు, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు పెడన పట్టణం 20 వ వార్డ్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**పెడన మీ వార్త విలేఖరి** కార్యక్రమం లో భాగంగా పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు పెడన నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు శ్రీ గొట్టుముక్కల రఘురామ రాజు గారు ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు, విద్యావేత్త, ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా పట్టభద్రులను కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగాల భర్తీ గురించి వివరించి కరపత్రాలను అందించి, ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజా కి ప్రథమ ప్రాధాన్యత ఓటు “1” అంకె ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించడం జరిగింది.. ఈ కార్యక్రమము లో పెడన పట్టణ కుటమి నాయకులు కార్యకర్తలు యూనిట్ బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడల అభివృద్ధికి కృషి చేయాలి ప్రభుత్వం

**మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్**




**భీమవరం, ఫిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెలలు గడుస్తున్న నేపథ్యంలో దళితవాడలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి అభివృద్ధికి తోడ్పడాలని మాల మహానా డు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ అన్నారు ఈ సందర్భంగా భీమవరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితవాడలో అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 100% ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రతి దళిత వాడల్లో మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అలాగే ప్రతి దళితవాడల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలి ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేసి వాటిలో మంచి పరిజ్ఞానం కలిగిన పుస్తకాలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని పుష్ప రాజ్ అన్నారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇంటి సుందర్ కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నేతల సువర్ణ రాజు, జిల్లా కార్యదర్శిలు చిల్లి రాజ్ కుమార్ ,కొలాటి ప్రసాదరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చిగురుపాటి రాజేష్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నేతల సాల్మన్ రాజు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పిట్టా వినోద్ కుమార్ నియోజవర్గ అధ్యక్షులు దాసరి చిరంజీవి నన్నేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పకడ్బందీగా పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షలు....

**కలెక్టర్ దినేష్ కుమార్....**

**దేవీపట్నం, రంపచోడవరం, ఫిబ్రవరి 18(మీ వార్త ప్రతినిధి):**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో త్వరలో జరగబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో ఇంటర్మీడియట్ ఆర్జిడీలతో, జిల్లా విద్యాశాఖ అధికారితో, ఏజెన్సీ డీఈవోతో, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అన్ని మండలాలకు సంబంధించిన విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థుల పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేసే విధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ, డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవీంద్ర ధామ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మార్చి 16వ తారీకు నుండి మార్చి 31 వ తారీకు వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి సెంటర్లో ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ సంవత్సరం పరీక్షలు బాగా రాసి పై చదువులకు వెళ్లే విధంగా విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక క్లాసులు తీసుకొని అదేవిధంగా పరీక్షలు ఏ విధంగా రాయాలో విద్యార్థులకు ప్రతిరోజు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎవరైనా విద్యార్థులు ఫెయిల్ అయిన ఎడల తిరిగి పరీక్షలు రాసే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులు పాస్ అయ్యే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యార్థులకు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది ఏబిసిడిలుగా విద్యార్థులను గుర్తించి వెనుకబడ్డ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి పరీక్షలలో పాస్ అయ్యే విధంగా ప్రత్యేక తరగతులు విద్యార్థులకు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అయ్యేవిధంగా ఉపాధ్యాయులకు బేస్ లైన్ శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని బేస్ లైన్ ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి , ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో మాస్ కాపీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని అదేవిధంగా విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా తెలియపరచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జెడి నాగమణి, ఇంటర్మీడియట్ ఆర్జెడి నరసింహమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి బి. బ్రహ్మాజీ రావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏ. విజయశాంతి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మోహన్ కృష్ణ, రామ తులసి, సుజాత, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, తాతబ్బాయి, బాపిరాజు, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న “కంబాల” సేవా కార్యక్రమాలు...



**గోకవరం, ఫిబ్రవరి 18(మీ వార్త ప్రతినిధి):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు శ్రీ కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోగులు, గర్భిణీలకు పాలు, పండ్లు, రొట్టెలను మంగళవారం రామసేన సిబ్బంది పంపిణీ చేసారు.గత కొన్నేళ్ల నుంచి వారం, వారం ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాలు, పండ్లు, రొట్టెలను శ్రీ కంబాల శ్రీనివాస రావు రోగులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు..

## జగన్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన మంత్రి సత్యకుమార్



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం :-** దాడులు, అరాచకాలు, కబ్జాలు చేస్తే అరెస్ట్ చేస్తారు గత ప్రభుత్వంలో అరాచకాలు చేసి ఇప్పుడు మాపై ఆరోపణలా ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చిన వారిపై.. విచారణ జరిపి చర్యలు తీసుకుం టున్నాం- సత్యకుమార్ రాజకీయ కక్షలకు ఎక్కడా తావు లేదు-సత్యకుమార్

## మామిడి తోటలు అగ్నికి ఆహుతి సుమారు 10 ఏకరాలు కాలిపోయాయి ఆందోళనలో రైతులు



**మీ వార్త అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్** అన్నమయ్య జిల్లా రామపురం మండలం చిట్లూరు గ్రామంలోలిచెందారు చిట్లూరు గ్రామంలో నేహరిజనవాడకు చెందిన మాజీ ఎంపీటీసీ సగినాల శివ శంకర్ తోటకు కల కూడా కాలిపోయాయి చిట్లూరు సహదేవ చిట్లూరు భూదేవి చెట్లూరు నాగేశ్వర చిట్లూరు పెద్దరామయ్య పోషల చంద్రయ్య ఇంకా చాలామంది రైతులకు అగ్నితో నష్టం వాటిల్లింది సుమారు సుమారు పది ఎకరాల్లో అగ్నికి ఆహుతి అయిందని రైతుల ఆందోళన చెందుతున్నారు ఈ చెట్లు కాలిపోయినవి రైతులకు సుమారు నష్టం చేసిందని వాటిలిందని ఆందోళన చెందుతున్నారు

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ డోనేషన్ క్యాంప్...

ముఖ్యఅతిథిగా కలెక్టర్ దినేష్ కుమార్....


**దేవీపట్నం,రంపచోడవరం, ఫిబ్రవరి 18(మీ వార్త ప్రతినిధి):** ఏజెన్సీలోని యువతి యువకులు రక్తదానం చేసి అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులకు అత్యవసర సమయంలో బ్లడ్ కావలసి ఉన్నప్పుడు రోగులకు బ్లడ్ ఇచ్చే విధంగా బ్లడ్ డోనర్లు బ్లడ్ నివ్వాలని ఆయన అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి 11 మండలాలలో 2560 యూనిట్లు రక్తదాతలు బ్లడ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. యువతి యువకులు ఎవరైనా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని ఆయన అన్నారు. రక్తదాన దాతలు అపోహలకు తావు లేకుండా రక్తదానం చేయాలని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రారంభించి మూడు సంవత్సరాల పూర్తవుతుందని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బాల్య వివాహాలు, సికిల్ సెల్ ఎనీమియా, గంజాయి నివారణపై యువతి యువకులకు





అవగాహన కల్పించి నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం మండలం రంప గ్రామంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 45 మంది వృద్ధులకు రగ్గులు పంచిపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ నెల 19వ తారీకు బుధవారం చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోను యువతి యువకులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయండి నిరుపేద గిరిజనుల ప్రాణాలు అత్యవసర సమయంలో కాపాడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్లడ్ డొనేషన్ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో యువతి యువకులు బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొని రక్తదానం చేయాలని యువతి యువకులను జిల్లా కలెక్టర్ కోరారు. ముందుగా అ కలెక్టర్ కి,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి,సబ్ కలెక్టర్ కి అధికారులు డిగ్రీ కళాశాల అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు అదేవిధంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ నెంబర్ బొర్ర. నాగరాజు, జిల్లా వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి. గౌరీ శంకర్, కోశాధికారి సూర్యారావు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయుడు, మర్లమని, జిల్లా కోఆర్డినేటర్ లోహితస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. వసుధ,, డాక్టర్ యం.స్పందన, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నెంబర్ బాధ మహేష్ బాబు, డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ రవికుమార్ రక్తదానం చేయడం జరిగింది , సిబ్బంది సత్తిబాబు, పండు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు జిల్లా కలెక్టర్ వారి చేతులు మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

## ప్రముఖ సినీ నిర్మాత డా. డి. రామానాయుడు వర్ధంతి సందర్బంగా వృద్దులకు అన్నదానం....




**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** ప్రముఖ సినీ నిర్మాత దివంగత డా. డి. రామా నాయుడు వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం మంగళ వారం ధర్మవరం సమీపంలో గొట్లూరు అనాధ ఆశ్రమం లో డా. డి. రామానాయుడు ఫ్యాన్స్ ఎస్. ఇస్మాయిల్, కుల్లాయప్ప ఆధ్వర్యంలో అన్నదానం చేసారు. ఆయన తీసిన అలనాటి అపురూప చిత్రాలు అందరికీ ఆదర్శం అని ఈ సందర్భంగా ఎస్. ఇస్మాయిల్ పేర్కొన్నారు.ఆయన కు ఘనంగా నివాళులు అర్పించారు.

## భక్తి భావనతోనే మనశ్శాంతి లభిస్తుంది.. ఆర్య వైశ్యులు.



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** ప్రజలందరూ భక్తి భావనతోనే ఉన్నప్పుడే మనశ్శాంతి, చక్కటి సంతోషం, తృప్తి లభిస్తుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి, కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పిన్ను ప్రసాద్, యువజన సంఘం అధ్యక్షులు దేవతా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేపిటివీధిలోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి మాత ప్రతిష్ట జరిగి 22 సంవత్సరాలు పూర్తి అయి 23వ సంవత్సరములో అడుగు పెట్టిన సందర్భంగా వేడుకలను ఆర్యవైశ్యులు, వాటి అనుబంధ సంస్థ వారు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకం తో పాటు ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు మూలవిరాట్ అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకముతోపాటు వాసవి పారాయణం, లక్ష్మీ శోభాని పారాయణమును మహిళలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత యొక్క కథను అర్చకులు తెలియజేశారు. తదుపరి తీర్థ ప్రసాదాలతో కార్యక్రమం వేడుకలు ముగిసింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య అనుబంధ సంస్థ కమిటీ వారు, భక్తాదులు పాల్గొన్నారు.

## పంట కాలువలో అధ్వానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు



**రాజోలు ఫిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి)** రాజోలు ప్రధాన పంట కాలువ మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. ప్లాస్టిక్ వ్యర్థాలను పంట కాలవలో పడేయడం వల్ల కాలువ పొడవునా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. దీనితో సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. సర్పంచ్ రేపు జ్యోతి ఆధ్వర్యంలో వ్యర్థాలను తొలగించారు.

## సజావుగా జరిగిన బీసీ లోన్ల లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన. ఎంపీడీవో సాయి మనోహర్.



**మీ వార్త ప్రతినిధి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం:-** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క విద్యార్హత కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను ఎంపీడీవో సాయి మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ మొత్తం ఈ బీసీ లోన్లకు 327 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో భాగంగా మొదటి రోజు 237 మంది లబ్ధిదారులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ లోన్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 19వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సబ్సిడీ కోసం కాకుండా ఇండస్ట్రీ యూనిట్ స్థాపించాలన్న ధ్యేయంతో అందరూ ముందుకు రావాలని వారు తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఈ లోన్ల ప్రక్రియ కొనసాగు తోందని తెలిపారు. స్వయం ఉపాధి పనులు చేయి తొ కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింద ని తెలిపారు. ఈ బీసీ లోన్ల ప్రక్రియ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ కూడా ఒక ఉపాధిని కల్పించుకొని తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం రావడం మంచి శుభదాయకమని తెలిపారు. తదుపరి వివిధ బ్యాంకుల మేనేజర్లు ఈ లోన్ల ప్రక్రియపై తగు సూచనలు ఇచ్చి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితం సుఖవంతమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టణ వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహనా సదస్సు


జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, ఫిబ్రవరి 18( మీ వార్త ప్రతినిధి)**



జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పీఎం సూర్య ఘర్ ప్యానల్ ఏర్పాటు పురోగతి, పీఎం కుసుమ్ యోజన కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములు గుర్తింపు వంటి ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఏపీఈపీడీసీఎల్, రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు పీఎం సూర్య ఘర్ పథకం కింద 671 మంది తమ గృహాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. విద్యుత్తు వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సహజ సిద్ధంగా లభించే సోలార్ విద్యుత్ వినియోగం, ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీపై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సోలార్ ప్యానల్ తమ గృహాలపై ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. అదేవిధంగా వ్యవసాయంలో సౌర శక్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్ యోజన్) పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై సౌర పంపులు, పునరుత్పాదక ఇంధన ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేయడానికి జిల్లాలో అనువైన భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి జిల్లాలో పోలవరం లెఫ్ట్ కెనాల్ ఆనుకుని ఖాళీగా ఉన్న ప్రదేశాలను సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు సూచించారు. సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, పోలవరం ఎస్ఈ బి.ఏసుబాబు, డీఆర్డీఏ ఇన్చార్జి పీడీ ఎ.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ జగ్గంపేట, పెద్దాపురం ఈఈలు బి. వీరభద్రరావు, ప్రభాకర్, ఇతర రెవెన్యూ, సర్వే అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా చెట్టు నరికివేత



**ముమ్మిడివరం, పిబ్రవరి 18 (మీ వార్త విలేఖరి బుజ్జిబాబు)** మండలం లోని పెద్ద కొత్తలంక గ్రామపంచాయతీ పరిధిలో చింతచెట్టును నరికివెయ్యడం పలు విమర్శలుకు తావిస్తుంది. అటవీశాఖ అధికారులు అనుమతులు లేకుండా భారీ వృక్షాన్ని నరికివేశారు చింతచెట్టును తీయాలంటే అటవీ,పంచాయతీ రెవిన్యూ సంభందిత అధికారులు అనుమతులు ఉండాలి. కానీ ఒక అసామి నా పొలం నా చెట్టు అంటూ విచక్షణరహితంగా నరికీవేసాడు దీనివలన పర్యావరణనికి హానిజరుగుతుంది అని స్థానికులు వాపోతున్నారు.

# పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం కృషి చేయాలి

ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ : చెల్లి అశోక్.

**ముమ్మిడివరం డిసెంబర్ 18( మీ వార్త ప్రతినిధి)**



ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం నగర టిడిపి అధ్యక్షులు దొమ్మేటి రమణ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పలు విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయంలో పార్టీ నమూనా బ్యాలెట్ అందించి తమ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ కోరారు. ఈరోజు తార కాలేజ్ ప్రిన్సిపల్, లెక్చల ర్స్ ని కలిసి బ్యాలెట్ నమూనా అందించి రాజశేఖర్ కి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు, పల్లెపాలెం సచివాలయం, రాజుపాలెం సచివాలయం, తానే లంక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, ముమ్మిడివరం బాలుర హై స్కూల్ , ముమ్మిడివరం బాలికల హైస్కూల్ , ముమ్మిడివరం జూనియర్ కళాశాల బాలాజీ విద్యాసంస్థలు, రవీంద్ర, ఐమాండ్స్ స్కూళ్లలో గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ని కలిసి రాజశేఖర్ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, నగర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, పాయసం చిన్ని, నిమ్మకాయల విషు, గోదాశి గణేష్, జగతా గోవిందు, మెండి కమల, బొక్క రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, కుడిపూడి మల్లేశ్వరి, కాశి లాజర్, గెద్దం శ్రీరామ్, రెడ్డి శ్రీను, తోత్తరమూడి జ్యోతి బాబు, బడుగు సందీప్ సాయి, శీలం వెంకటరమణ, బూరుగు కళ్యాణ్, నీతిపూడి వంశీ, బుల్లెట్ ప్రసాద్ ,గెద్దం శ్రీనివాసరావు, జంగా మణికంఠ, సరిపెల్ల నాగరాజు, కటికదల నాని, శెట్, మొదలగు వారు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి.వి.రాఘవులు గెలిపించండి...

పిలుపు నిచ్చిన ప్రజాసంఘాలు....



**దేవీపట్నం, వై.రామవరం, ఫిబ్రవరి 18 (మీ వార్త ప్రతినిధి):** గిరిజన సంఘం, సీఐటీయూ, పీడిఎఫ్, ప్రజా సంఘాలు బలపరిచిన ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డి.వి.రాఘవులు కోసం ప్రచార కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.శాంతిరాజు మాట్లాడుతూ..చట్ట సభలలో ఉపాధ్యాయుల, కార్మిక,పెద,ప్రజా సమస్యలపై,విద్యారంగ సమస్యల పై నిరంతర శాసన మండలి లో,!! సమస్యల పై ప్రస్తావించి, గళం విప్పి మాట్లాడేది పీడీఎఫ్ ఎమ్మెల్సీలే అని అన్నారు.మన వాణి, మన భాణి శాసన మండలిలోవినపడాలంటే ప్రజా గొంతుకను శాసనమండలికి పంపించేదానికి గ్రాడ్యూటి ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు తమ ఓటును వినియోగించుకోవడంతో పాటు డి.వి.రాఘవులు ఫిబ్రవరి 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ఓటు 1 వేసి అత్యంత మెజారిటీ తో గెలిపించాలని ఓటర్ మహాసయులకు కోరుతున్నామనీ పత్రిక ముఖంగా పిలుపునిచ్చారు.ప్రతి ఒక్క ఓటరు మహసియులను కలిసి ఓటును అభ్యర్థించి ప్రచారం చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జి.మల్లిఖార్జున్ రావు పాల్గొన్నారు.

printed by SHIVA PRASAD , published by SHIVA PRASAD and owned by SHIVA PRASAD , printed at Shiva sai graphics offset printers, door no: 8-80, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS. published at D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, , editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TS-27-0016491